నీలగిరి ఎక్స్‌ప్రెస్

RNI - TELTEL/2023/87644

తెలుగు దినపత్రిక

నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

ధనము ఖర్చు బెట్టి తాను డాబు పలికి
ఓటరులకు నాశ పెట్టి గెలిచి
విజయగర్వముగను విశ్వాసము మరచు
నాయకలకునోటు వేయరాదు
మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

విలేకరులు కావలెను

నీలగిరి ఎక్స్‌ప్రెస్ దినపత్రిక మరియు చైతన్యగళం ఛానెల్ లో పనిచేయుటకు మండల విలేఖర్లు, నియోజకవర్గ,జిల్లా ఇంచార్జీలు, క్రైమ్ రిపోర్టర్లు కావలెను.

పూర్తి వివరాలకు

తెలంగాణ - 9705770909,
ఆంధ్రప్రదేశ్ -9491163914
లను సంప్రదించగలరు.

సంచిక 25 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | జూలై 24, 2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00

పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

న్యూఢిల్లీ,జూలై 23 : నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన భారీ నిరసనల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎట్టకేలకు స్పందిం చారు. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాన మంత్రి ఎక్స్ వేదికగా తెలిపారు. పేపర్ లీక్ ఘటనల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా

మిగతా 2లో.

ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోదీ

నేడు దేశవ్యాప్త ఆందోళనలు

- కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు
- శాంతియుతంగా నిరసనలు తెలపాలని సూచన

న్యూఢిల్లీ,జూలై 23 : నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత వహించాలంటూ ఉద్యమిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) 24న శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని

మిగతా 2లో.

కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు

గతంలో లీక్ అయితే కాంగ్రెస్ నేతలు రాజీనామా చేశారా
టెన్త్ లీకేజీలో రేవంత్ రెడ్డి ఎందుకు రాజీనామా చేయలేదు
కేంద్రమంత్రి మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు

న్యూఢిల్లీ,జూలై 23 : జంతర్ మంతర్‌లో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలు పట్టుకుని కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల నేతలు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్య

మిగతా 2లో.

గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ

- గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి
- పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట్ పొందింది
- గ్లోబరీనా తప్పిదాలకు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి
- ధర్మేంద్ర రాజీనామాను బిఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయదు
- ఐబిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే
- సర్ ప్రక్రియలో ఎస్సీఎస్టీ, ఓట్లు తొలగించే కుట్ర
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూలై 23 : గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. గురువారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు మార్చుకొని పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే

మిగతా 2లో.

పార్లమెంటులో ప్రతిష్టంభన

- నీట్ లీకేజీపై చర్చపై కుదరని ఏకాభిప్రాయం
- ధర్మేంద్ర రాజీనామా చేయాల్సిందేనని పట్టు
- విపక్షాల పట్టుతో పార్లమెంట్ నేటికి వాయిదా
- పార్లమెంట్ వెలుపల పరస్పర నినాదాలు

న్యూఢిల్లీ,జూలై 23 : పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. గురువారం ప్రారంభమైన రెండు నిముషాలకే ఉభయసభలు తొలుత

మిగతా 2లో.

ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

- అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష
- కార్యాచరణతో ముందుకు సాగాలని సూచన

సిద్దిపేట,జూలై 23 : ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. దీనినుంచి బయటపడేలా కార్యాచరణతో సాగాలని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఎల్‌నినో ప్రభావంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో.

విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

- నాణ్యతలో రాజీపడకుండా సరఫరా
- క్యూర్ పరిధిలో మంచినీటి ప్రణాళికలు
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌జూలై 23 : యూనిఫాంలు పంపిణీ చేసిన తర్వాత వాటి నాణ్యత, సైజు ఇతర అంశాలపై ప్రతి విద్యార్థి నుంచి వాట్సాప్ ద్వారా అభిప్రాయ సేకరణ (ఫీడ్ బ్యాక్) తీసుకుంటామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఇచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా వచ్చే ఏడాది పంపిణీ, వాటి రంగులు ఇతర అంశాలపై నిర్ణయం తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు యూనిఫాంల అందజేతపై

మిగతా 2లో.

గ్లోబరీనా సంస్థతో నాకు సంబంధం లేదు

- క్షమాపణలు చెప్పకుంటే లీగల్ చర్యలు
- రేవంత్ వ్యాఖ్యలపై కెటిఆర్ హెచ్చరిక

హైదరాబాద్,జూలై 23 : 2019 ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడిందని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ముఖ్యమంత్రి హోదాకు తగిన విధంగా ఒక్కసారైనా వ్యవహరించాలని సూచించారు. పేపర్ లీక్ వంటి అత్యంత దురదృష్టకర ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తూ తప్పుడు ప్రచారం చేయడం ముఖ్యమంత్రి పదవికే మచ్చ తెచ్చే చర్య అని ఆయన ఆరోపించారు. గ్లోబరీనా సంస్థతో బీఆర్ఎస్‌కు, తన కుటుంబానికి లేదా తనకు ఎలాంటి సంబంధం లేదని కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు. ఈ విషయంలో చేసిన ఆరోపణలపై క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో న్యాయపరమైన

మిగతా 2లో.

పోలీస్ వ్యవస్థ మరింత ఆధునికంగా మారాలి

- మారుతున్న కాలానుగుణంగా విధానాలు మార్చుకోవాలి
- ఫ్యూచర్ పోలీసింగ్ కాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు

అమరావతి,జూలై 23 : ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు వ్యవస్థ మరింత ఆధునికంగా మారాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ పోలీస్ రిట్రీట్-2026 ఫ్యూచర్ పోలీసింగ్ కాన్ఫరెన్స్‌కు హాజరైన సీఎం చంద్రబాబు, మారుతున్న నేరాలకు అనుగుణంగా పోలీసులు కూడా తమ విధానాలను మార్చుకోవాలని సూచించారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం నేరాల తీరు పూర్తిగా మారిపోయిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా కొందరు సమాజంలో అశాంతిని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వాటిపై పోలీసులు అప్రమత్తంగా ఉండి వేగంగా స్పందించాలని

మిగతా 2లో.

మహానగరం నడిబొడ్డున పేదోడికి ఇల్లు ఉండొద్దా..?

- పేదలకు ఇళ్లు కడితే... ఎందుకంత కడుపుమంట?
- పదేళ్లు చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే... విష ప్రచారమా?
- కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల్లో పేదలకు వాటా ఇస్తే తప్పా?
- రూ. 60 లక్షల విలువైన ఇంటిని ఆరు లక్షలకే ఇస్తుంటే బీఆర్ఎస్ కు కడుపుమంట
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను దగా చేసింది బిఆర్ఎస్
- ఇండ్ల కేటాయింపులో బడుగు బలహీన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు
- బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్,జూలై 23 : హైదరాబాద్ మహానగరం నడిబొడ్డులో పేదలకు గౌరవ ప్రదమైన సొంతింటిని అందించాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూసి బీఆర్ఎస్ నాయకత్వం తీవ్ర అసహనానికి గురవుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలోనే వారి సొంతింటి కలను నెరవేర్చడానికి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని వారు నివసిస్తున్న ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ ఇళ్ల కోసం స్థానికంగా

మిగతా 2లో.

కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

బద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చాలని చూస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పేపర్లు లీక్ అయినప్పుడు కాంగ్రెస్‌లోని నేతలు ఏ రోజైన రాజీనామా చేశారా? అని ఆ పార్టీ నేతలను నిలదీశారు. యూపీఏ హయాంలో ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ఆ పార్టీ నేతలకు కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సూచించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌తోపాటు రాష్ట్రాల్లో జరుగుతున్న సంఘటనలు దురదృష్టకరమని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సంఘటనలు రాజకీయ ప్రేరేపితమైనవని అభివర్ణించారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. గతంలో షాహిన్‌బాగ్‌లో ఆందోళనలు చేసిన నిరసనకారులు దీని వెనుక ఉన్నట్లు అనిపిస్తుందని అన్నారు. నీట్ పేపర్ లీక్ చేసిన వారిని అరెస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం జైలులో పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు నష్టం జరగ వద్దని మరోసారి నీట్ పరీక్షను నిర్వహించామని వివరించారు.

పేపర్ లీక్‌పై 2024 చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రాన్ని ప్రశ్నించే హక్కు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఉందా? అని బల్లగుద్ది ప్రశ్నించారు. ఏ ముఖం పెట్టుకొని ప్రధాని ఇంటి ముందు ధర్నా చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఫాస్ట్ ట్రాక్ ద్వారా చట్టాన్ని మరింత కఠినం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పదో తరగతి పేపర్ లీక్ అయిందని అన్నారు. మరి ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా ఎందుకు చేయలేదని ఆ పార్టీ నేతలను ఆయన నిలదీశారు. చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించే సత్తా మీకు ఎక్కడిదంటూ తెలంగాణలోని అధికార పార్టీ నేతల తీరును ఆయన ఎండగట్టారు. విద్యార్థులపై ప్రేమ లేదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ

(మొదటి పేజీ తరువాయి)

నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కేటీఆర్ బర్త్ డే పై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ పుట్టిన రోజు దావత్ ఇస్తాడో అడగాలి. కేటీఆర్ ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో. ఆయనవి అన్నీ వేరే పార్టీలు' అంటూ సెటైర్ విసిరారు. హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. అతి తెలివి తేటలతో ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు కన్నెపెల్లి పంపు హౌజ్ గురించి మాట్లాడుతున్నారని... మేడిగడ్డ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పుతో కొడతారని మండిపడ్డారు. మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్ఎస్ వాళ్లే అని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ అయిపోయే వరకూ ఎమ్మెల్యేలను గ్రామాల్లోనే ఉండమని చెప్పానని ముఖ్యమంత్రి అన్నారు. సర్ నాయకులకు సంబంధించింది కాదని, ప్రజలకు సంబంధించిందని స్పష్టం చేశారు. 'తెలిసీ తెలియక నాకు రెండు ఓట్లు ఉన్నాయని అంటున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకొని నా గ్రామంలో ఉన్న ఓటును కొడంగల్‌కు మార్చుకున్నాను. గతంలో కొడంగల్ ప్రాంతం కర్ణాటకలోని జిల్లాలో ఉండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు చేసినప్పుడు కొడంగల్ పాలమూరులోకి వచ్చిందని చెప్పారు. బీజేపీ కుట్రపూరితంగా ఓట్లను తొలగించే అవకాశముందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతంలో అమాయకుల ఓట్లు పోయే అవకాశముందన్నారు. సర్ ఉద్దేశం ప్రక్షాళన అని.. కుట్ర పూరితంగా సర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. సర్ పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే అని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు పోతే.. కాంగ్రెస్ ఓట్లు పోయినట్టే అని అన్నారు. అవగాహన లేకపోవడం, సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల ఓట్లు పోయే అవకాశముందన్నారు. 'ఓటుహక్కు లేకపోతే పథకాలు పోతాయి.. ఓటుహక్కు లేకపోతే ఆధార్ పోతుంది. ఓటుహక్కు లేకపోతే గుర్తింపే ఉండదు... ఓటుహక్కు లేకపోతే సంక్షేమం రాదు' అని అన్నారు.బీజేపీలో అంతర్గత కలహాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కడుంటాయో బీజేపీకి తెలుసని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇవ్వాలని డిసైడ్ అయిందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు.. బ్రోకర్లకు అమ్ముకొని దళారీ వ్యవస్థ తెచ్చారని మండిపడ్డారు. 'మేం ఏం చేస్తున్నామో అదే చెప్తున్నాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు.

ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశానికి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. స్వేచ్ఛగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. భవిష్యత్తులో తాగునీటికి సంబంధించి ప్రధాన సమస్య వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే జూన్ వరకు వర్షాలు లేవని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. పశువులకు పశుగ్రాసం ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి కరవు పరిస్థితిలో ఆరుతడి పంటలు వేయాలని అన్నదాతలకు సూచిస్తున్నామని అన్నారు. గ్రౌండ్ వాటర్ రోజురోజుకూ పడిపోతోందని.. దీనిని పెంచేందుకు ప్రత్యేక యాక్షన్ ఎ÷-లాన్ ద్వారా ముందుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. వీబీజీ రాంజీ ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంతలు తవ్వే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రతి వర్షం చుక్కను కాపాడుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈ సమావేశంలో సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తాగునీటి సరఫరా, సాగునీటి నిర్వహణ, పశుగ్రాసం, చెరువుల్లో నీటి నిల్వలు, ఇతర అత్యవసర చర్యలపై సమీక్ష నిర్వహించారు. తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రౌండ్ వాటర్ పెంపునకు ఇంకుడు గుంతల తవ్వకం, రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్ ఫామ్ సాగు చేపట్లేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, అవసరమైన వనరులను సిద్ధంగా ఉంచాలని సమావేశంలో నిర్ణయించారు.

మహానగరం నడిబొడ్డున పేదోడికి ఇల్లు ఉండ్డొద్దా..?

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులో ఉన్న మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా మీసేవ వాట్సాప్ నెంబర్ (8096958096), వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, దరఖాస్తులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.

సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో వారు చేయలేని పనిని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విష ప్రచారాలతో రాజకీయ లబ్ధిపొందాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో పేదల సొంతింటి కలను నెరవేర్చలేక పోయింది. నగరంలోనే పుట్టి పెరిగి అక్కడే జీవిస్తున్న నిరుపేద కుటుంబాలకు నగర నడిబొడ్డులో సొంతింటిని సమకూర్చ వలసిన బాధ్యతను విస్మరించి, వారిని నగరానికి దూరంగా నెట్టివేసింది. ఉద్యోగా లు, ఉపాధి, పిల్లల చదువులు, వైద్య సౌకర్యాలకు దూరంగా 30?40 కిలోమీటర్ల దూరంలో కనీస వసతులు కల్పించకుండా అరకొరగా ఇళ్లను నిర్మించి అదే పేదల సంక్షేమమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.

మార్కెట్ విలువ తొలి విడతలో ప్రారం భించనున్న 16 నియోజకవర్గాలలో రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందన్నారు.

క్యూర్ పరిధిలో తొలి విడతగా ప్రయోగాత్మకంగా నిర్మించే ఇందిరమ్మ ఇళ్లలో యాజమాన్య హక్కుల రిజర్వేషన్‌కు సంబంధించి ఎస్సీలకు 14 శాతం, ఎస్టీలకు 5శాతం, బీసీలకు 16 శాతం, దివ్యాంగులకు 5 శాతం , ప్రభుత్వ అవుట్ సోర్సింగ్, 4వ తరగతి ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులకు 10 శాతం చొప్పున మొత్తం 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నాం.

ఈ 50 శాతం రిజర్వేషన్లలో కూడా 30 శాతం మహిళలకే కేటాయిస్తున్నాం. మిగిలిన 50 శాతం వాటా జనరల్ కేటగిరీలో కేటాయిస్తాం. పేద మధ్యతరగతి ప్రజల మీద బిఆర్ఎస్‌కు... ఆ పార్టీ లోని దొరలకు ఏ మాత్రం అభిమానం, ప్రేమ ఉంటే విష ప్రచారాన్ని మానుకుంటారని ఆశిస్తున్నాను. ఈ విష ప్రచారాన్ని ఇదేవిధంగా కొనసాగిస్తే జూబ్లీ హిల్స్, కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో పట్టిన గతే రాష్ట్ర వ్యాప్తంగా పడుతుందని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు.

యువత గొంతు నొక్కితే పతనం తప్పదు

- బిజెపికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక

హైదరాబాద్,జూలై 23 : యువత గొంతు నొక్కితే బీజేపీ రాజకీయ పతనం తప్పదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని భయపెట్టలేరని.. రాజ్యాంగాన్ని అణచలేరన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా నిర్బంధాలు సరికాదని అన్నారు. ఉద్యోగాలు అడిగిన యువతకు లాఠీలు, కేసులే బీజేపీ సమాధానమన మంటూ విమర్శలు గుప్పించారు. ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కే అని చెప్పుకొచ్చారు. విద్యార్థుల స్వరాన్ని అణచివేయడం ప్రజాస్వామ్యానికి ముప్పని వ్యాఖ్యానించారు.యువత భవిష్యత్తుపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మంత్రి విమర్శించారు. విద్యార్థుల మధ్య నిలిచిన రాహుల్ గాంధీ నిజమైన ప్రజానాయకుడన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకత్వానికే దేశం మద్దతిస్తుందని తెలిపారు. భయపెట్టి ప్రజల స్వరాన్ని శాశ్వతంగా అణచలేరని అన్నారు. విద్యార్థుల కలలను సంకెళ్లతో బంధించలేరని స్పష్టం చేశారు. యువత ఆశయాలను జైళ్ల గోడల మధ్య నిర్బంధించలేరన్నారు. రాజ్యాంగాన్ని ఎవరూ ఓడించలేరని.. రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ చారిత్రక బాధ్యత అని వెల్లడించారు. 'యువత విద్వేషం కాదు... విశ్వాసం కోరుకుంటోంది. అహంకారం కాదు... జవాబుదారీతనం కోరుకుంటోంది. ప్రచారం కాదు... పారదర్శక పాలననే యువత కోరుకుంటోంది' అంటూ వ్యాఖ్యానించారు.2029 ఎన్నికలు రాజ్యాంగ పరిరక్షణకు కీలకమని ఉత్తమ్ వెల్లడించారు.

గ్లోబరీనా సంస్థతో నాకు సంబంధం లేదు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించి తమ న్యాయ బృందం త్వరలోనే ముఖ్యమంత్రికి లీగల్ నోటీసు పంపనున్నట్లు వెల్లడించారు. అలాగే, ముఖ్యమంత్రి తరచూ తనపై అసభ్యకరమైన, ఆధారరహిత ఆరోపణలు చేస్తున్నప్పటికీ వాటికి తాను ఎక్కువగా స్పందించలేదని కేటీఆర్ పేర్కొన్నారు. తన మౌనం ఆరోపణలను అంగీకరించినట్లు కాదని, నిరాధార విమర్శల స్థాయికి దిగజారి వాదించడం తనకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు.

పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

(మొదటి పేజీ తరువాయి)

చూసేందుకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అలాగే మన యువత భవిష్యత్తుకు హాని కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. 'మన యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే.. ఏదీ ముఖ్యం కాదు!

పేపర్ లీకేజీల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దీనికి సంబంధించి అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాను. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు మేము తీసుకుంటున్న వరుస చర్యల్లో ఇది భాగం. యువత భవిష్యత్తును దెబ్బతీసేందుకు ప్రయత్నించే వారిని వదిలిపెట్టేది లేదు' అని ప్రధాని చెప్పారు.

నేడు దేశవ్యాప్త ఆందోళనలు

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చింది. ఇటీవలి జంతర్‌మంతర్-పార్లమెంటు ర్యాలీ సందర్భంగా యువతపై పోలీసుల కర్కశత్వాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసనకు పిలుపునిచ్చినట్లు తెలిపింది. ఈ కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు, ఇతర ఏర్పాట్లకు సిద్ధం కావాలని యువతను కోరింది. శాంతియుతంగానే నిరసనలు ఉండాలని కూడా సూచించింది. పేపర్ లీక్ అంశంపై చర్చకు తాము సిద్ధమని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ మరో నిరసన కార్యక్రమానికి సిద్ధం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిరసన కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు పొందేందుకు, ఏర్పాట్లు చేసేందుకు విద్యార్థి సంఘాలు, యూత్ ఆర్గనైజేషన్లు కలిసి పనిచేయాలని సీజేపీ పిలుపునిచ్చింది. నీట్ పేపర్ లీక్ అంశంలో సీజేపీ డిమాండ్స్ గురించి ఈ నిరసనల్లో బహిరంగంగా చదవాలని పేర్కొంది. బాధితులకు సంఘీభావంగా ఇంక్విలాబ్ జిందాబాద్, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేయాలని కూడా సూచించింది. నిరసనల్లో కేవలం సానుకూల నినాదాలను మాత్రమే చేయాలని చెప్పింది. ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొంది. నిరసనకు అనుమతి ఉన్న ప్రాంతాలకే పరిమితం కావాలని, ట్రాఫిక్‌కు ఆటంకాలు లేకుండా చూసుకోవాలని సూచించింది. రెచ్చగొట్టే చర్యలకు స్పందించవద్దని కూడా పేర్కొంది. ఇక నీట్ ఉదంతంపై విచారణ కోసం కేంద్రం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. ఇదిలావుంటే సీజేపీ ఆందోళనల నేపథ్యంలో న్యూదిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్ (ఎన్‌డీటీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆందోళనల తీవ్రత అధికంగా ఉన్న కన్నాట్ ప్లేస్ ప్రాంతంలో గురువారం సాయంత్రం 6:30కే దుకాణాలు, కార్యాలయాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అందుకు యజమానులు సహకరించాలని కోరింది. ఎన్‌డీటీఏ ఆదేశాలను ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజీవ్రాల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. సాయంత్రం 6:30 గంటలకే దుకాణాలు మూసేయమనడం, జంతర్‌మంతర్ వద్ద పోలీసులను మోహరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కేంద్రం మరోసారి బలప్రయోగం చేయాలని చూస్తోందని ఆరోపించారు.

పార్లమెంటులో ప్రతిష్టంభన

(మొదటి పేజీ తరువాయి)

12గంటలకు వాయిదా పడ్డాయి. అనంతరం సమావేశమైనా సభలు సాగలేదు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేస్తేనే చర్చకు అంగీకరిస్తామని రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే తెగేసి చెప్పారు. నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేటికి వాయిదా పడింది. రాజ్యసభను కూడా మధ్యాహ్నం మూడు గంటల వరకూ వాయిదా పడింది. నీట్ పేపర్ లీక్ ఉదంతానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టాయి. ఈ క్రమంలో సభ పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు.రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ వెలుపల విపక్షాలు, బిజెపిలు పరస్పర ఆందోళనలకు దిగారు. నిరసనలతో హోరెత్తించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి ఒకవైపు, ఎన్‌డిఎ నేతలు మరో వైపు నిలబడి నినాదాలు చేశారు.

విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో గురువారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల లు, వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు అందజేసే యూనిఫాంల నాణ్యతలో రాజీపడబోమని సీఎం తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నాటికి పిల్లలందరికీ యూనిఫాం అందజేయాల్సినదేనని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో అలసత్వం వహిస్తే సహించనని సీఎం హెచ్చరించారు. మహిళా సంఘాలు కుట్టు పని వేగవంతం చేసేలా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని సెర్ప్ సీఈవో దివ్యకు సీఎం సూచించారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు యూనిఫాంల అందజేతలో అడ్డగోలుగా వ్యవహరించారని సీఎం విమర్శించారు. తాము వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని, నాణ్యమైన యూనిఫాంలు అందిస్తామని తెలిపారు. పేద పిల్లల కోసం పని చేస్తున్నామని అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. వచ్చే సంవత్సరం జూన్ 2వ తేదీ నాటికే విద్యార్థులకు యూనిఫాం అందేలా కార్యాచరణ రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఆయా శాఖల అధికారులు బాల మాయా దేవి, షఫీ ఉల్లా, విజయేంద్ర బోయి, దివ్య పాల్గొన్నారు.

పోలీస్ వ్యవస్థ మరింత ఆధునికంగా మారాలి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. పోలీస్ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించాలని, సాంకేతికతను మరింత సమర్థంగా వినియోగించాలని చంద్రబాబు సూచించారు. 'ఇన్విజిబుల్ పోలీస్.. విజిబుల్ పోలీసింగ్' విధానానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేలా పోలీసింగ్ ఉండాలని చెప్పారు. నేరాలను అరికట్టడమే కాకుండా, నేరాలకు పాల్పడిన వారికి శిక్ష పడేలా చేయగలిగితే నేరాలు అదుపులోకి వస్తాయన్నారు. ప్రభుత్వంపై బురదజల్లేందుకు కొన్ని రాజకీయ పార్టీలు నేరాలకు కూడా వెనుకాడటం లేదని చంద్రబాబు అన్నారు.

పాస్టర్ ప్రవీణ్ ఘటనలో జరిగిన దుష్ప్రచారాన్ని పోలీసులు సమర్థంగా తిప్పికొట్టారని గుర్తుచేశారు. రాష్ట్రంలో గంజాయి నియంత్రణలో కొంత పురోగతి సాధించినప్పటికీ, ఇంకా పూర్తిస్థాయిలో కట్టడి చేయాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. గంజాయి మత్తులో జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రౌడీయిజం, ఫ్యాక్షనిజాన్ని సమర్థంగా నియంత్రించామని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు మరింత ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
RNI - TELTEL/2023/87644
శుక్రవారం, జూలై 24, 2026

మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

ఖానాపూర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఖానాపూర్ పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ అధ్యక్షతన జూలై మాసపు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి పనులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముహమ్మద్ షోయబ్ హు స్సేన్, గొర్రె తిరుమల గంగాధర్, తాళ్లపల్లి రాజగంగన్న, సాజియా బేగం జమాల్, గుమ్ముల ఆనంద్ కుమార్, మేష పోసాని, నిమ్మల రమేష్, చిన్నం సత్యనారాయణ, తొడసం ఇందిరా, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపాలిటీ అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ నాయకుల ధర్నా

ఖానాపూర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నీట్ పేపర్ లీక్ ఘటనపై ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళనలో భాగంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అరెస్టు చేసినందుకు నిరసనగా ఖానాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు ధర్నా చేపట్టారు.మండల కేంద్రంలోని జగన్నాథ్ చౌక్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగిల్ శంకర్, పట్టణ అధ్యక్షుడు గొర్రె గంగాధర్, ఆత్మ చైర్మన్ తోట సత్యం, సీనియర్ నాయకుడు నేత శ్యామ్, సర్పంచులు చింతల మల్లేష్, కాంగ్రెస్ నాయకులు అంకం రాజేందర్, అమనుల్లా ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ కే. గంగ నరసయ్య, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పతాక స్వీకరణ దినోత్సవం

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐవీ ఉన్నత పాఠశాలలో జాతీయ పతాక స్వీకరణ దినోత్సవాన్ని దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 23వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకం ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించినందుకు క్లబ్‌ను అభినందించారు.ఐవీ పాఠశాల చైర్మన్ పసుల మహేష్ సహకారంతో కమటాల రామ్మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో విద్యార్థుల కోసం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. భాగస్వామ్య ధృవపత్రాలు కూడా పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల భాగంగా కంటి పరీక్షా శిబిరం, మొక్కల పెంపకం, పర్యావరణ అనుకూల వస్త్ర సంచుల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మైదం శివకాంత్, బట్టు వినోద్, మేతుకు కృష్ణ చైతన్య, ముక్క శరత్ కృష్ణ, గుడిసె రాజేంద్ర ప్రసాద్, లయన్స్ సభ్యులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. దేశభక్తి, పర్యావరణ పరిరక్షణ, సమాజ సేవ పట్ల యువతలో స్ఫూర్తి నింపాలన్న పిలుపుతో కార్యక్రమం ముగిసింది.

కాంగ్రెస్ పార్టీపై బీజేపీ ప్రతినిధి సునీల్ రావు విమర్శలు

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నీట్ పరీక్షల లీకేజీని సాకుగా చేసుకొని కాంగ్రెస్ పార్టీ హింసాత్మక రాజకీయాలు చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు తీవ్రంగా విమర్శించారు. గురువారం కరీంనగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, విద్యార్థుల ముసుగులో ఆందోళనలు చేపట్టి పార్లమెంట్, పోలీసులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.నీట్ పరీక్షలు నిర్వహించి, లీకేజీ ఆరోపణలపై చర్యలు తీసుకొని మళ్లీ పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించారని, 20 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాసి 11 లక్షల మంది అర్హత సాధించారని వివరించారు. ఈ సమయంలో విద్యార్థుల సమస్యలను సాకుగా చేసుకొని కాంగ్రెస్ పార్టీ దేశాన్ని అస్థిరం చేయాలనే కుట్రతో ఆందోళనలు చేస్తున్నదని ఆరోపించారు.ప్రధాని నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలనలో అవినీతి మచ్చ లేకుండా సుపరిపాలన సాగిస్తున్నారని, 36 దేశాల నాయకులు ఆయనకు అత్యున్నత పురస్కారాలు అందజేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ గత పాలనలో ఎన్నో పరీక్షలు లీకై విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నా బాధ్యత వహించిన మంత్రుల చరిత్ర లేదని నిలదీశారు.ప్రజా సమస్యలపై చర్చకు బీజేపీ సిద్ధంగా ఉందని, కానీ దేశాన్ని విచ్ఛిన్నం చేసే హింసాత్మక ఆందోళనలను సహించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బిఎమ్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కరీంనగర్‌లోని టీజీనఎ డీసీల్ కార్యాలయంలో భార తీయ మజ్దూర్ సంఘ్ (బిఎమ్ఎస్) 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై బిఎమ్ఎస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న అతిపెద్ద కార్మిక సంఘం బిఎమ్ఎస్ అని ప్రశంసించారు. విద్యుత్ రంగంలో కాంట్రాక్ట్, రెగ్యులర్ కార్మికుల సమస్యల పరిష్కారానికి బిఎమ్ఎస్ కృషి చేస్తోందని తెలిపారు.ఈ వేడుకలో కార్పొరేటర్లు, కంపెనీ అధ్యక్షులు,
జిల్లా నాయకులు, బిజెపి నాయకులు,
సీనియర్ కార్మిక నాయకులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థిలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మూడు రోజుల ఇంటిగ్రేటెడ్ ఇన్‌సర్వీస్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని సందర్శించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిర్దేశిత లెర్నింగ్ అవుట్‌కమ్స్ సాధించేలా హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులు రిమీడియల్ తరగతులు నిర్వహించాలని సూచించారు. చదవడం, రాయడం, విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం, కమ్యూనికేషన్ వంటి 21వ శతాబ్దపు నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. కృత్రిమ మేధస్సు, ఐసీటీ ఆధారిత బోధనలో భాగంగా దీక్ష యాప్, శిక్ష కో-పైలట్ వేదిక వినియోగంపై రిసోర్స్ పర్సన్లు శిక్షణ ఇచ్చారు. బొమ్మలు, ఆటల ఆధారిత సైన్స్ బోధన, ల్యాబొరేటరీ మాన్యువల్ వినియోగం వంటి అంశాలను వివరించారు. ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలు చేసి, కృత్యాధారిత బోధన ద్వారా విద్యార్థుల్లో అభ్యసన నైపుణ్యాలను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం శిక్షణలో పొందిన అంశాలను పునశ్చరణ చేసి, ఈ ఏడాది మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మున్సిపల్ కౌన్సిలర్ల శిక్షణ సదస్సు

సుల్తానాబాద్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయూఎం), గచ్చిబౌలి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ప్రారం భమైంది.ఈ శిక్షణలో మున్సిపల్ పాలనలో ప్రజాప్రతినిధుల పాత్ర, మున్సిపల్ చట్టాలు, పట్టణాభివృద్ధి ప్రణాళికలు, పారిశుద్ధ్య నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, పన్నుల వసూళ్లు, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, మౌలిక సదుపాయాల అభి వృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, బడ్జెట్ రూపకల్పన, ఆర్థిక నిర్వహణ వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించనున్నారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు పారదర్శకంగా, జవాబుదారీతనంతో విధులు నిర్వహించడం, పట్టణాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ప్రభుత్వ శాఖలతో సమన్వయం, డిజిటల్ సేవల వినియోగం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు.ఈ శిక్షణ ద్వారా కౌన్సిలర్లు తమ బాధ్యతలపై పూర్తి అవగాహన పెంపొందించుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అవసరమైన నైపుణ్యాలను సంపాదిస్తారని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాల సమగ్ర అభివృద్ధికి ఈ శిక్షణ దోహదపడుతుందని వారు
అభిప్రాయపడ్డారు.

నీట్ పేపర్ లీకేజీపై నిరవధిక దీక్ష

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, విద్యార్థులకు పార్లమెంట్ సాక్షిగా క్షమాపణలు చెప్పాలని శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్, తెలంగాణ రక్షణ సేన మానకొండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమల్ల చైతన్య ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిరవధిక దీక్ష ప్రారంభమైంది.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 25 లక్షల మంది విద్యార్థులు రాసే నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ కావడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని, వరుస లీకేజీలతో విద్యార్థుల ఆశయాలు దెబ్బతింటున్నాయని విమర్శించారు. ఈ ఘటనల వల్ల విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని, బాధ్యత వహించాల్సింది కేంద్ర ప్రభుత్వమేనని పేర్కొన్నారు. విద్యార్థులపై ఢిల్లీలో పోలీసులు లాఠీచార్జ్ చేయడం, మహిళా విద్యార్థులతో అమానుషంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యంపై దాడి అని ఆయన ఖండించారు. బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెన్నమల్ల చైతన్య మాట్లాడుతూ ఎన్‌టిఏకి యూపీఎస్సీ తరహాలో స్వయం ప్రతిపత్తి కల్పించి పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రతను పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా వైద్య ప్రవేశ పరీక్షలను రాష్ట్రాలే నిర్వహించే విధానాన్ని పరిశీలించాలని అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి నాగరాజ్, మ్యాకల తిరు పతి, అంకం శివరాణి, శ్రీరాముల రమేష్, కుతాడి శ్రీనివాస్, రంగరవేణి లక్ష్మణ్, బుడిగె పరుశురాం గౌడ్, మ్యాక వినోద్, లింగంపల్లి శ్రీనివాస్, భాసవేణి రాజేందర్, నూతి సాయి చరణ్, పుసాల పవన్, చింతరెడ్డి జైపాల్ రెడ్డి, ఎండి రజి, ఎండి హుస్సేన్, బండ అశోక్, జంగా అపర్ణ, అతహర్, పొన్నం శిరీష, కొలిపాక గౌతమి, శారద, ఆసియా
సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ వ్యవహారశైలి భారత రాజ్యాంగాన్ని అవమానించే విధంగా ఉందిని బీజేపీ విమర్శలు

సుల్తానాబాద్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యవహారశైలి భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను అవమానించే విధంగా ఉందని బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ విమర్శించారు. ప్రధానమంత్రి నివాసాన్ని ముట్టడించే ప్రయత్నం రాజ్యాంగబద్ధ వ్యవస్థలను అగౌరవపరిచే చర్య అని ఆయన ఆరోపించారు.ఈ నేపథ్యంలో గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల అధ్యక్షుడు గాదె రంజిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సొదరి మహేందర్ యాదవ్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్ర ప్రసాద్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో అభిప్రాయాలను వ్యక్తపరచాల్సిన రాహుల్ గాంధీ యువతను తప్పుదోవ పట్టించే రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నీట్ పరీక్ష అంశంపై ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జంతర్‌మంతర్ వద్ద జరుగుతున్న నిరసనల్లో దేశ వ్యతిరేక నినాదాలు, ఆర్టికల్ 370 పునరుద్ధరణ డిమాండ్లు, హిందూ దేవతలను కించపరిచే వ్యాఖ్యలు వినిపించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలను కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. దేశ ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని, ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము తిరుపతి, బీజేపీ సీనియర్ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్, ఎల్లేంకి రాజన్న, లంక శంకర్, ఏగొలపు సదయ్య గౌడ్, పాసేడ్ల రవీందర్, కొల్లూరి సంతోష్ కుమార్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, దొంగల శ్రీనివాస్ రెడ్డి, బండారి లత, మెండే శంకరయ్య, మల్కా భాగ్యలక్ష్మి, ఎర్రం సంతోష్ రెడ్డి, వడ్లకొండ శశివర్ధన్, మేకల రాజయ్య, అమరగొండ గంగయ్య, వీరగోని కిరణ్ గౌడ్, కొత్తూరి సంపత్, గుర్రం రమేష్, చిట్టవేణి సదయ్య, శేఖర్ మాస్టర్, బుర్ర సతీష్, పొన్నం శ్రీనివాస్, ఐలవేనా శ్రీనివాస్, దాసరి చందు, వలస సాయికిరణ్, నల్లవెల్లి బాలకృష్ణ, ఈర్ల ప్రశాంత్, మనుపటి బాలకృష్ణ, బూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం వొడితల ప్రణవ్

హుజూరాబాద్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. వీణవంక మండలంలోని బొంతుపల్లి గ్రామంలో జమ్మికుంట--గద్దపాక బస్ సర్వీసును ప్రారంభించిన ఆయన, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ తొలి నిర్ణయమని గుర్తుచేశారు. మహిళల సంక్షేమం చుట్టే ప్రభుత్వ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ప్రణవ్ మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించి, మహాలక్ష్మి పథకం ప్రయోజనాలు అందుతున్నాయా అని అడగగా వారు సంతోషం వ్యక్తం చేశారు.అదే గ్రామంలో 8 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో నిర్మించిన కల్వర్టును కూడా ఆయన ప్రారంభించారు. దీని ద్వారా రైతులకు సుమారు 60 ఎకరాల పైచిలుకు ప్రయోజనం కలుగుతుందని గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రణవ్ మాట్లాడుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని, ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు మరిన్ని ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొ న్నారు. రవాణా సౌకర్యం గ్రామాల ప్రజలకు ఉపయోగపడేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వీణవంక మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావును మర్యాదపూర్వకంగా

కలిసిన అర్బన్ బ్యాంక్ సభ్యులు

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, పీఐసీ సభ్యులు మడుపు మోహన్, ముక్క భాస్కర్, లక్ష్మణ్ రాజు, అలుగు విద్యాసాగర్, నాగుల సతీష్, రేగొండ సందీప్, మార్క రాజుతో కలిసి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావును గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.వరంగల్ సహకార ట్రిబ్యునల్ తీర్పు మేరకు ఎన్నికలకు ముందు ఉన్న కమిటీనే కొనసాగిస్తూ ఈ నెల 7న చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, పీఐసీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్‌రావు మాట్లాడుతూ బ్యాంక్ ప్రజల విశ్వాసాన్ని పెంచేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి సభ్యుడు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.తాజాగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, పీఐసీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

వేములవాడలోని మూలవాగుపై పూర్తికానున్న మూడో వంతెన నిర్మాణం

వేములవాడ: ప్రముఖ క్షేత్రం వేములవాడ రాజన్నను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు రహదారి కష్టాలు తీరనున్నాయి. ఇక్కడ మూల వాగులోని రెండో కొత్త వంతెనకు సంబంధించిన పనులు పూర్తికానున్నాయి. బస్టాండ్ నుంచి ఆలయానికి చేరుకోవాలంటే మధ్యలోనే మూలవాగు ఉంది. దీనిపై చాలా సంవత్సరాల కిందట ఒక్క వంతెన ను నిర్మించగా, దానిపైనే స్థానికులు, భక్తులు ప్రయాణిస్తూ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరిస్తూ, పాత వంతెనకు ఇరు వైపులా రెండు కొత్త వంతెనలను నిర్మించేలా పదకొండేళ్ల కిందట అధికారులు పనులు చేపట్టారు. అప్పటి ప్రభుత్వం 2015లో మూ లవాగు వంతెనల నిర్మాణాలకు, వేములవాడ పట్టణంలో పలు అభివృద్ధి, సుందరీకరణ పనుల కోసం రూ.28 కోట్ల నిధులను మంజూరు చేసింది. అందులో ఇప్పటికి ఒక వంతెన పూర్తి కాగా, మరో బ్రిడ్జి పనులు మధ్యలోనే నిలిచిపోయాయి.చేత లెత్తేసిన గుత్తేదారు : మూలవాగులోని పాత వంతెనకు పడమర వైపు నిర్మిస్తున్న కొత్త వంతెన సకాలంలో పూర్తవుతోంది. కానీ, తూర్పు వైపున్న బ్రిడ్జి పనులు ప్రారంభించిన ప్పటి నుంచి ప్రతి సంవత్సరం అడ్డంకులు

ఎదురయ్యాయి. ఈ వంతెనలను ఒక్కోదాన్ని ఐదు స్టాండ్ల స్లాబులు వరకు నిర్మాణ పనులు జరగాల్సి ఉంది. ఇందులో తూర్పు వంతెన మూడు స్లాబ్‌ల దాకా పనులు జరిగినా మిగతా రెండు స్లాబ్‌లకు భారీ వర్షాల కారణంగా మూడుసార్లు ఇబ్బందులు ఎదురయ్యాయి. మొదటిసారి భీమ్ కూలిపోయింది. ఇంకోసారి సెంట్రింగ్, మరోసారి సెంట్రింగ్ అల్లిన సలాక వాగులో కొట్టుకుపోయింది. దీంతో కాంట్రాక్టర్ పని చేయకుండా చేతులెత్తేశారు.మూడు స్టాండ్ల స్లాబులు పూర్తి : 2023లో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వంతెన పనులను తిరిగి ప్రారంభించి. ప్రభుత్వ విప్? స్థానిక శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొన్నారు. వంతెన మిగులు పనుల కోసం రూ.6 కోట్లు, భూసేకరణకు రూ.6.96 కోట్ల నిధులను కేటాయించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ప్రస్తుతం పనుల్లో వేగం పెరిగింది. వంతెన నిర్మాణంలో అయిదు స్టాండ్లలో మూడు స్టాండ్ల స్లాబ్ పనులు పూర్తయ్యాయి. భక్తులకు తొలగనున్న ట్రాఫిక్ సమస్య : ఈ ఆలయానికి ఎక్కువగా హైదరాబాద్, కరీంనగర్, వరంగల్? నుంచి భక్తులు వస్తుంటారు. ఈ వైపు దారి గుండా వచ్చేవారు తిరిగి వెళ్లేటప్పుడు కూడా ఇదే మార్గం ద్వారా వెళ్తున్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి, భీమేశ్వరస్వామిని దర్శించుకోవడానికి ప్రతి సోమ, శని, శుక్ర, ఆదివారాలతో పాటు ప్రధాన వేడుకల సందర్భాల్లోనూ భక్తులు లక్షల్లో వస్తుంటారు. అందరు ఒక్కసారిగా పాతదానితో సహా రెండు వాహనాల రాకపోకలు సాగిస్తుండటంతో ట్రాఫిక్? నెలకొంటోంది. పలు సందర్భాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచి పోయి భక్తులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.నెలరోజుల్లో నిర్మాణం పూర్తి : ఈ ట్రాఫిక్? సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయం లేక పోలీసులకు తలనొప్పిగా మారింది. మూడో వంతెన కూడా వినియోగంలోకి వస్తే సమస్య తీరినట్లే. రెండు కొత్త వంతెనల ద్వారా వాహనాల రాకపోకలు సాగిస్తాయి. పాత వంతెనను ఆధ్యాత్మికత చాటిచెప్పేలా సుందరీకరించి, కేవలం కాలి నడక దారిగా భక్తులు, స్థానికులకు అందుబాటులో ఉంచనున్నారు. మరో నెల రోజుల్లో వంతెన నిర్మాణ పనులు మొత్తం పూర్తి కానున్నట్లు ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు.రహదారి విస్తరణ పనుల్లోనూ పురోగతి : వంతెన పూర్తి చేసి, ఆలయ ప్రధాన రహదారి విస్తరణ చేయాలనేది పట్టణ ప్రజల చిరకాల స్వప్నం. కానీ, దీని కోసం రహదారి పక్కనుండే చాలామంది ఇళ్లు, దుకాణాలను తొలగించాల్సి ఉండటంతో, ఈ పనులను చాలా కాలం ప్రతిపాదనలకే పరిమితమైంది. గతేడాది ప్రభుత్వం రూ.47 కోట్లు నిర్వాసితుల పరిహారం కోసం మంజూరు చేసింది. ప్రస్తుతం రూ.6.5 కోట్లతో రహదారి విస్తరణ చేపడుతూ, రెండు వైపులా మురుగు కాల్వల నిర్మాణం పూర్తి చేశారు.

ఈ నెల 24న రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ చేపడుతున్నట్లు విద్యార్థి సంఘాల ప్రకటన

హైదరాబాద్ :నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా దిల్లీలో ఆం దోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయ టాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ చేపట్టనున్నట్లు ఎస్ఎఫ్ఐ సహా పలు విద్యార్థి సంఘాలు ప్రకటించాయి. ఈ బంద్ పిలుపు నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల నిర్వాహకులు సహకరించాలని విద్యార్థి సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో పలు విద్యా సంస్థల యాజమాన్యా లు పాఠశాలలు, కాలేజీలకు సెలవు ప్రకటిం చాయి. ఇప్పటికే కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు సెలవుకు సంబంధించిన సమాచారాన్ని తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లకు సందేశాల ద్వారా తెలియజేస్తున్నాయి. దీనిపల్ల రాష్ట్రాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు రేపు మూతపడే అవకాశం ఉంది. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్యూఐ, పీడీఎస్యూ, ఏఐఎఫ్‌డీఎస్ వంటి పలు ప్రధాన విద్యార్థి సంఘాలు ఈ బంద్‌లో పాల్గొంటున్నాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పాటు ఎన్టీఏను రద్దు : నీట్ పేపర్ లీకేజీకి సంబంధించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు విద్యార్థి సంఘాలు సంఘీభావం ప్రకటించాయి. ఈ ఘటనపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పాటు ఎన్టీఏను రద్దు చేయాలని, దిల్లీలో యువతపై జరిగిన దాడులకు సంబంధించి పాదర్శకంగా విచారణ చేయాలని డిమాండ్ చేశాయి. దేశంలో విద్యా కేంద్రీకరణ విధానాలను వీబీఎస్ఏ బిల్లును వెనక్కి తీసుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ ఈ బంద్ చేపట్టనున్నట్లు విద్యార్థి సంఘాల నేతలు ప్రకటించారు.

కేంద్ర మంత్రి రాజీనామా చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం

మహబూబ్ నగర్ : నీట్‌లో జరిగిన అక్రమాల పై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసే వరకు , పేపర్ లీక్ చేసే వారికీ కఠిన శిక్షలు పడే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్) వెల్లడించారు. ఢిల్లీలో విద్యార్థి, యువ తపై కేంద్ర ప్రభుత్వ అణిచివేతకు వ్యతిరేకంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ ఆధ్వార్యాన నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి మాట్లాడుతూ పేపర్ లీకేజీలతో పిల్లల భవిష్యత్తుపై తల్లి తండ్రులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటి వరకు 150 సార్లు పేపర్లు లీక్ అయితే బాధ్యులపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఢిల్లీలో విద్యార్థి, యువకులపై పోలీసులు లాఠీలతో ఇష్టం వచ్చినట్టు కొడుతున్నా బీజేపీ, కాంగ్రెస్ పట్టించుకోవడం లేదని విమర్శించారు.కాక్రోచ్ పార్టీ ఆందోళనలో విద్యార్థులు, యువత కదిలి రావడంతో రాహుల్ గాంధీ

హడావుడిగా మద్దతు తెలుపుతూ నిరసన వ్యక్తం చేశారని పేర్కొన్నారు. నీట్ పరీక్షాల నిర్వహణ బాధ్యతలు రాష్ట్రాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమాలను అరికట్టాలంటే రాష్ట్రాలకు అధికారం ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో ఫీజు రియంబర్స్ మెంట్ పథకం మూసివేయడంతో పేద విద్యార్థులు ఆందోళనలో ఉన్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాల్యా నాయక్, నాయకులు అభిలాష్ రావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఆంజనే యులు, కార్పొరేటర్లు, సీనియర్ పాల్గొన్నారు.

విద్యార్థి సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు

హైదరాబాద్, జులై 23: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ బల్మూర్ వెంకట్ తీవ్ర విమర్శలు చేశారు. విద్యార్థుల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ధర్నా చేస్తున్న విద్యార్థులపై జరిగిన దాడిని బీఆర్ఎస్ ఖండించలేదని, బీజేపీని ప్రశ్నించే ధైర్యం కూడా ఆ పార్టీకి లేదని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో కేటీఆర్ మహాధర్నా చేపట్టడం సిగ్గుచేటని విమర్శిం చారు. శాంతియుతంగా నిరసనలు చేపడితే ప్రభుత్వం ఎలాంటి అడ్డంకులు సృష్టించదని, కానీ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే మాత్రం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంస్థ తెలంగాణలోనే పుట్టిందని, ఆ సంస్థతో కేటీఆర్‌కు సంబంధాలున్నాయని బల్మూర్ వెంకట్ ఆరోపించారు. ఆ సంస్థ నిర్మించిన ఫామ్‌హౌస్‌లోనే కేటీఆర్ ఉంటున్నారని, సంస్థకు సంబంధించిన భూములు కూడా ఆయన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే 2019లో ఇంటర్ పరీక్షల నిర్వహణకు గ్లోబరీనా సంస్థకు అక్రమంగా టెండర్లు కేటాయించారని, ఆ సంస్థపై జేఎన్‌టీయూ హైదరాబాద్, జేఎన్‌టీయూ కాకినాడలో కేసులు

నమోదైనా చర్యలు తీసుకోలేదన్నారు. 26 మంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన వ్యవస్థపై అప్పటి ప్రభుత్వం స్పందించలేదని, దీనిపై కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జూ-జుమీ కొత్త పేరుతో మరో సంస్థను ఏర్పాటు చేసి సీబీఎస్ఈతో కూడా వ్యవహరిస్తోందని బల్మూర్ వెంకట్ ఆరోపించారు. ఇప్పుడు విద్యార్థుల కోసం పోరాడుతున్నట్లు కేటీఆర్ మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కూడా కేటీఆర్ ప్రమేయంపై అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో పేపర్ లీకేజీలు ఎక్కువగా జరిగాయని విమర్శించారు.బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం పదిరోజుల ముందే దుబాయ్ ట్రిప్..ఇదిలా ఉంటే.. కేటీఆర్ బర్త్‌డే వేడుకలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు బల్మూర్ వెంకట్. కేటీఆర్ తన పుట్టిన రోజు కోసం పదిరోజుల ముందే దుబాయ్ వెళ్లారని, అక్కడ సినీ పరిశ్రమకు చెందిన కొందరితో కలిసి బర్త్‌డే పార్టీ జరుపుకున్నారని అన్నారు. దుబాయ్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత మూడు రోజుల పాటు పూర్తిగా రెస్ట్ మోడ్‌లో ఉన్నారని, ఆ తర్వాత ఒక్కసారిగా విద్యార్థుల ధర్నా పేరుతో డ్రామా ప్రారంభించారని బల్మూరి వెంకట్ విమర్శించారు. విద్యార్థుల సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవద్దని ఆయన సూచించారు.

ఏసీబీ వలలో అవినీతి ఆణి'ముత్యం' - అక్రమాస్తుల విలువ రూ.200 కోట్ల పైనే

హైదరాబాద్, జులై 23:ఏసీబీ చరిత్రలో తొలిసారి అత్యంత ఖరీదైన అవి నీతి తిమింగలాన్ని పట్టుకుంది. కొద్దిరోజుల క్రితం రిజిస్ట్రేషన్ విలువ ప్రకారమే రూ.17.94 కోట్లతో చిక్కిన రోడ్లు, భవనాల శాఖ ఈఎన్సీ మోహన్‌నాయక్ ఘటనే ఇప్పటివరకు రికార్డు కాగా అంతకుమించి అనే రీతిలో తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ(టీజీ రెడ్కో) డీజీఎం ముత్యం వెంకటరమణ ఆ రికర్డును బ్రేక్ చేశారు.ముత్యం వెంకటరమణ 2019లో లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఆ కేసు కోర్టులో విచారణలో ఉండగానే అక్రమంగా ఆస్తులు సంపాదించిన వ్యవహారంలో తాజాగా బుధవారం మరోసారి అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. గతంలో దొరికిన మొత్తంతో కలిపి ఏకంగా రూ.28.14 కోట్ల ఆదాయానికి మించిన ఆస్తులతో పట్టుబడ్డారు. ఆ ఆస్తుల్లో

అత్యధికం రియల్? ఎస్టేట్? రంగంలోనే ఉండటంతో బహిరంగ మార్కెట్‌లో వాటి విలువ రూ.200 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.వ్యక్తిగత ఆడిటర్ చాలా కీలకం : హైదరాబాద్‌లోని మాదాపూర్ మీనాక్షి స్కైలాంజ్ టవర్స్‌లోని ముత్యం వెంకటరమణ ఇంటికి ఉదయమే ఏసీబీ సిటీ రేంజ్-2 డీఎస్పీ మాజిద్‌ఖాన్ నేతృత్వంలోని టీమ్స్ చేరుకొని సోదాలు చేశాయి. అలాగే ప్రస్తుతం ఆయన పనిచేస్తున్న ఖైరతాబాద్‌లోని రెడ్కో ఆఫీస్?తోపాటు హైదరాబాద్‌లో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 9 ప్రాంతాల్లోని ఆయన స్నేహితులు, లబ్ధిదారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించాయి. దాదాపు 14 గంటలపాటు ఈ తనిఖీలు కొనసాగాయి.భార్య పేరిట నిర్మాణ రంగ సంస్థలు : ఏసీబీ సోదాల్లో వెంకటరమణ ఇంట్లో ఆదాయానికి మించిన ఆస్తులు భారీ ఎత్తున లభించాయి. ఓ వైపు ప్రభుత్వ అధికారిగా విధులు నిర్వహిస్తూనే అడ్డగోలుగా సంపాదించిన సొమ్ముతో మరోవైపు రియల్? ఎస్టేట్, నిర్మాణ రంగ వ్యాపారి అవతారమెత్తినట్లు ఏసీబీ అధికారుల దర్యాప్తులో తేలింది. తన అక్రమార్జనతో భార్య పేరిట నాలుగు కన్‌స్ట్రక్షన్ సంస్థలను స్థాపించినట్లు గుర్తించారు. ముత్యం బిల్డర్స్, డెవలపర్స్, ముత్యం ఏఎన్ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్, ముత్యం కన్‌స్ట్రక్షన్స్, ప్రైడ్ హోమ్స్ పేరిట ఆ సంస్థలున్నట్లు గుర్తించి వాటి లావాదేవీల్ని లోతుగా ఆరా తీసే పనిలో అవినీతి నిరోధక శాఖ లీనమైంది.కూకట్‌పల్లి ప్రాంతంలో 10 అపార్ట్‌మెంట్లను వెంకటరమణ ఆధ్వర్యంలోని కంపెనీలు నిర్మించినట్లు గుర్తించారు. అలాగే భారీగా స్థిరాస్తుల్ని కొనుగోలు చేసినట్లు గుర్తించారు. మరోవైపు తన అక్రమ సంపాదన గురించి వెంకటరమణ సంబంధం లేని సమాధానాలు ఇస్తున్నట్లు గుర్తించిన అధికారులు వెంగళ్‌రావునగర్‌లోని ఆయన పీఏ(వ్యక్తిగత ఆడిటర్) ఇంటికి వెళ్లి విచారణ జరిపారు. అక్కడ అత్యంత కీలకమైన సమాచారం తెలిసింది.

బాల మేధావులు భళా! : పాఠశాల ఎన్నిక కోసం ఏకంగా ఈవీఎం తయారీ

హైదరాబాద్, జులై 23: ఆ విద్యార్థులు చదువుతున్నది కేవలం ఐదోతరగతే. కానీ వారి ఆలోచనలు మాత్రం ఐదు డిగ్రీలు చదివారేమో అన్నట్టుగా ఉన్నాయి. సాంకేతికతను సద్వినియోగం చేసుకుని కృత్రిమ మేధను తమ ఉపాధ్యాయుల్లో ఒకరిగా చేర్చుకుని ఏఐతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాన్ని రూపొందించారు. ఆ చిచ్చర పిడుగులు తయారుచేసిన ఆ యంత్రాన్ని చూస్తే ఎవర్రా వీళ్లు ఇంతా టాలెంటెడ్‌గా ఉన్నారు అని అనకమానరు. ఆ బాలమేధావులు సృష్టించిన ఓటింగ్ యంత్రాన్ని చూడాలంటే సికింద్రాబాద్‌లోని తిరుమలగిరి సెయింట్ జోసెఫ్ పాఠశాలకు మనమూ వెళ్లాల్సిందే.పాఠశాల ఎన్నిక కోసం ఓటింగ్ యంత్రం : పాఠశాలలో విద్యాబోధనతో పాటు ప్రపంచంతో పోటీపడే విధంగా నూతన సంస్కరణలను నేర్చుకుంటున్నారీ విద్యార్థులు. ఐదో తరగతి చదువుతున్న ఈ బాలల బృందం వినూత్నంగా పాఠశాల మంత్రివర్గ ఎన్నికల కోసం ఎలక్ట్రానిక్ ఓట్‌ంగ్ యంత్రాన్ని తయారుచేశారు. సికింద్రాబాద్ తిరుమలగిరి సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకుని ఈ ఓటింగ్ మెషీన్‌ను రూపొందించారు.రానున్న పోటీ ప్రపంచానికి మేధావులను తయారుచేసేలా నిర్మాణాత్మక కార్యకలాపాలకు శ్రీకారం చుట్టారీ చిన్నారులు. ఎన్నికల ఓటింగ్ యంత్రాన్ని తయారుచేయడంతో పాటు తమ పాఠశాలలోని ఆరు నుంచి పదో తరగతి వరకు ఉన్నత విలువలతో కూడిన విద్యార్థి నాయకులను ఎన్నుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నివిద్యార్థులు ఆసందం వ్యక్తం చేస్తున్నారు.



ఉదయ్ కృష్ణారెడ్డి కేసు.. మహిళా ట్రైనీ ఐపీఎస్ స్టేట్‌మెంట్ రికార్డ్

హైదరాబాద్, జులై 23 : మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. నేషనల్ పోలీస్ అకాడమీ (ఎన్‌పీఏ)లో శిక్షణ పొందుతున్న మహిళా ట్రైనీ ఐపీఎస్ వాంగ్మూలాన్ని ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారులు నమోదు చేశారు. డీసీపీ లావణ్య నాయక్ నేతృత్వంలో కొనసాగుతున్న విచారణలో భాగంగా ఆమెతో పాటు పలువురు ట్రైనీ ఐపీఎస్ అధికారుల స్టేట్‌మెంట్లను కూడా రికార్డ్ చేశారు.ఈ కేసు దర్యాప్తు సందర్భంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ప్రవర్తన, వ్యవహార శైలి గురించి ఎన్‌పీఏ సిబ్బంది, సహచర ట్రైనీ ఐపీఎస్‌ల నుంచి పోలీసులు కీలక సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించిన వివిధ కోణాలను పరిశీలిస్తూ అధికారులు ఆధారాల సేకరిస్తున్నారు.ఇదిలా ఉండగా, ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆస్పత్రి నుంచి

డిశ్చార్జ్ అయ్యారు. త్వరలోనే ఆయన వాంగ్మూలాన్ని కూడా ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారులు నమోదు చేయనున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఆయన వివరణను తీసుకుని తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.మరోవైపు తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని కోరుతూ ఉదయ్ కృష్ణారెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే తనను అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలని చేసిన అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దీంతో కేసు దర్యాప్తు కొనసాగేందుకు మార్గం సుగమమైంది.

ఎఫ్ఐఆర్ క్వాష్ పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో తదుపరి వాదనలు కొనసాగనున్నాయి. ఈ కేసులో దర్యాప్తు పురోగతి, కోర్టు విచారణ ఫలితాలపై ఆసక్తి నెలకొంది. మహిళ ట్రైనీ ఐపీఎస్ ఇచ్చిన వాంగ్మూలం, ఇతర సాక్షుల ప్రకటనలు కేసు దిశను ప్రభావితం చేసే అవకాశముంది.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
RNI - TELTEL/2023/87644
శుక్రవారం, జూలై 24, 2026

జనరల్ న్యూస్

దుర్గాభవానీ అమ్మవారికి ఆలుగడ్డల మాలల అలంకరణ

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో తొమ్మిదవ రోజు అమ్మవారిని ఆలుగడ్డల మాలలతో అలంకరి ంచారు. ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.శివశక్తి మహిళా గ్రూప్ సభ్యులు అమ్మవారికి చీరే, సారే సమర్పించి యాగ శాలలో చండీహోమం, పూర్ణాహుతి నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

ఢిల్లీలో విద్యార్థులు, తల్లిదండ్రులపై పోలీసులు లాఠీచార్జ్ను ఖండిస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నీట్ పేపర్ లీకేజీపై దేశవ్యాప్తంగా విద్యార్థులు శాంతియుత నిరసనలు చేపడుతున్న సమ యంలో ఢిల్లీలో విద్యార్థులు, తల్లిదం(డులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, గుర్తు తెలియని వ్యక్తులు హింసకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. నీట్ అనేది దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పరీక్ష అని, విద్యార్థులు వేల గంటల కఠోర శ్రమతో, కుటుంబాల ఆర్థిక--మానసిక త్యాగంతో సిద్ధమవుతారని, అలాంటి పరీక్ష పేపర్ లీక్ అవ్వడం యువత భవిష్యత్తును నాశనం చేయడమేనని ఆయన పేర్కొన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు పలువురు మేధావులు, నాయకులు ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటం క్షమించరాని నేరమని వారు అన్నారు.అదే సమయంలో తెలంగాణ పోలీసులు ప్రతి సమస్యను సంయమనంతో పరిష్కరిస్తూ నిరసన తెలిపే హక్కును గౌరవిస్తున్న తీరును అభినందించారు. శాంతిభద్రతలు కాపాడుతూ ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే ఈ విధానం దేశమంతా అవసరమని వారు అభిప్రాయపడ్డారు.

దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకం మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందిస్తూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దుతున్న శాన్వి జూనియర్ కళాశాల ఢ డిఫెన్స్ అకాడమీ అభినంద నీయమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు.కం టు లెర్న్ - గో టు సర్వ్ అనే నినాదంతో యువతను సైన్యం, రక్షణ రంగం, సామాజిక సేవ వైపు ప్రోత్సహించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, పట్టుదలతో శ్రమిస్తే సాధించలేనిది ఏదీ ఉండదని సూచించారు. సామాజిక కార్యకర్త అరెశెట్టి మునిందర్ సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తన విద్యార్థి దశలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ కార్యకలాపాల్లో పాల్గొన్న అనుభవాలను గుర్తుచేసుకుంటూ, రక్తదాన శిబిరాలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు తన జీవితానికి ప్రేరణగా నిలిచాయని తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరం, అండమాన్ నికోబార్, లక్షద్వీప్, కార్గిల్ ప్రాంతాల్లో పర్యటనల అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు కళాశాల అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సింగరేణి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

గోదావరిఖని, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో గురువారం క్యాంపు కార్యాలయంలో సింగరేణి అధికారు లతో సమీక్షా సమావేశం జరిగింది.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదా వరిఖని చౌరస్తాలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలం కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, రహదారులను అభివృద్ధి చేయాలని ఆదేశించారు.అలాగే ఖాళీ క్వార్టర్ల పరిసరాల్లో చెట్లు, పొదలను తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ సింగరేణి పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్‌తో పాటు
సింగరేణి వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

సుల్తానాబాద్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): మహిళలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఎన్‌జీఓ సుబ్రమణ్యం ఎడ్యుకేషనల్ చారి ట్రబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అనూష, రమాదేవి తెలిపారు.ఎంజేపీ డిగ్రీ కళాశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమతుల్య ఆహారం, రోజువారీ పరిశుభ్రత, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని సూచించారు. కుటుంబ ఆరోగ్యం మహిళల ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందని, విద్యార్థినులు చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, శారీరక వ్యాయామం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండటం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వనజ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

స్వీయ సంరక్షణపై అవగాహన కార్యక్రమం

హుస్నాబాద్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్‌లో 108 ఈఎం ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర 108 అంబులెన్స్ సేవల అధికారి బి. సుధాకర్, మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సంపత్ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. 2026 జనవరి--జూన్ మధ్య రాష్ట్రంలో 17,940 ఛాతీ నొప్పి కేసులు, 5,025 స్ట్రోక్ కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. ముఖ్యంగా 30--40 ఏళ్ల వయస్సు వారిలో గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.రక్తపోటు, రక్తంలో చక్కెర, లిపిడ్ ప్రొఫైల్ వంటి పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని, సమతుల్య ఆహారం, వ్యాయామం, యోగా, ధ్యానం అలవర్చుకోవాలని సూచించారు. తగినంత నిద్ర, డిజిటల్ డిటాక్స్, కుటుంబంతో సవ ాయం గడపడం శారీరక--మానసిక ఆరోగ్యా నికి మేలు చేస్తుందని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా వెంటనే 108 అంబులెన్స్ సేవలకు కాల్ చేయడం ఉత్తమ స్వీయ సంరక్షణ చర్యేనని అధికారులు పేర్కొన్నారు.

సేవా కార్యక్రమాలతో కేటీఆర్ జన్మదిన వేడుకలు

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలు పు మేరకు కరీంనగర్‌లో ఆయన జన్మదిన వేడుకలను నిరాడంబరంగా, సేవా దృక్పద ంతో నిర్వహించారు. బీఆర్ఎస్‌వీ కోఆర్డి నేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నగరంలోని నియో హెల్పింగ్ హాండ్స్ బాలల సంరక్షణ కేంద్రంలో చిన్నారులకు రెండు నెలల నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృ ష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ముఖ్య అతిథులుగా హాజరై సరుకులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ కేటీఆర్ పిలుపు మేరకు ఆర్భాటాలకన్నా సేవా కార్యక్రమాలకే ప్రాధాన్యం ఇస్తున్నామని, భవిష్యత్తులోనూ ప్రజలకు అండగా నిలిచేలా సేవా కార్యక్రమాలను విస్తరించనున్నామని తెలిపారు.చిన్నారులు ఆనందంతో "హ్యాపీ బర్త్‌డే కేటీఆర్" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంద మాధవి మహేష్, శాతవాహన యూనివర్సిటీ అధ్యక్షుడు చుక్క శ్రీనివాస్, బొంకూరి మోహన్, మీర్ షౌకత్ అలీ, ఆర్. రవి గౌడ్, గంగాధర చందు, నారదాసు వసంతరావు, మల్లెంకి శ్రీనివాస్, చేతి చంద్రశేఖర్, అన్వేష్, విక్రమ్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

శుభోదయం లైన్ మిత్రుల ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

వేదిర, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): శు భోదయం లైన్ మిత్రుల ఆధ్వర్యంలో వేదిర గ్రామానికి చెందిన 30 మంది గ్రామస్తులకు రేకుర్తి ఐ హాస్పిటల్‌లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి విజయవం తంగా ఆపరేషన్లు చేశారు.ఆపరేషన్ల అనం తరం రోగులకు పండ్లు పంపిణీ చేసి, అవస రమైన జాగ్రత్తలు తెలియజేసి సురక్షితంగా స్వగ్రామాలకు పంపించారు. ఈ సేవా కార్యక్రమంలో డిజైన్ చైర్మన్ ఆర్.ఎస్.పి. రెడ్డి, అధ్యక్షుడు బండ కిషన్ రెడ్డి, సభ్యులు సత్యనారాయణ మూర్తి, రామచంద్రం, బండ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.గ్రామస్తులు ఈ సేవకు శుభోదయం లైన్ మిత్రులు, రేకుర్తి ఐ హాస్పిటల్ వైద్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిం చాలని
ఆకాంక్షించారు.

ఘనంగా బిఎంఎస్ 72వ ఆవిర్భావ దినోత్సవం

గోదావరిఖని/రామగుండం (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రామగుండం 3 ఏరియా యూనియన్ కార్యాలయంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బ్రాంచ్ కార్యదర్శి ఉష్కమల్ల వంశీ అధ్యక్షత వహించారు. ఎస్‌సిఎం కెఎస్ఆర్ జి మూడు ఏరియా ఉపాధ్యక్షుడు రౌతు రమేష్ బిఎంఎస్ జెండాను ఆవిష్క రించారు. అనంతరం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ అరుకల ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక హక ్కల పరిరక్షణలో బిఎంఎస్ చేస్తున్న సేవలను కొనియాడారు.సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి పిన్నమనేని వేణుగోపాల్ రావు, రీజియన్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ గౌడ్, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ నరసయ్యతో పాటు పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నా రు.ఈ వేడుకలో మర్రి సంతోష్, మినిగు సంతోష్, పాక కృష్ణ, కిరణ్, అనుప్ రమేష్, కందుల మహేష్, చాట్ల వెంకటేష్, షిఫ్ట్ ఇన్‌చార్జీలు రాయవేణి రమేష్, గాజువేని తిరు పతి, అరుణ్, వెంకట్ సాయి, సోషల్ మీడి యా ఇన్‌చార్జ్ వెంకటేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కల్వకుంట్ల తారక రామారావు ముందస్తు జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): తెలంగాణ పారిశ్రామిక ప్రగతిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు చేసిన కృషి చిరస్మరణీయమని రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చిరుమిల్ల రాకేష్ అన్నారు.కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లిలో గురువారం గులాబీ శ్రేణులు ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను పరామర్శించి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ జూలై 24న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నీట్ వ్యతిరేక ఉద్యమంపై ధర్నా కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి, నీట్ పేపర్ లీకేజీ, గ్రూప్-1 ఇంటర్వ్యూలలో పారద ర్శకత లేకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మోబిన్, మాజీ కౌన్సిలర్లు బిక్షపతి, స్వామి, ఉపసర్పంచ్ మేకల కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి, పడాల సతీష్ గౌడ్, బింగి రాజు, మేడుదుల రాజ్ కుమార్, ఉప్పు శివ కుమార్, బోయిని మనోజ్, పెంచాల శ్రీకాంత్, కంచి నాగరాజ్, దాసరి సతీష్, ఇరుగురాల స్వామి దాస్, సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శాతవాహన విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డీ పట్టా పొందిన బోనాల అనిల్

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): శాతవాహన విశ్వవిద్యాలయ వాణిజ్యశాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి బోనాల అనిల్ పిహెచ్‌డీ పట్టా పొందారు.' 'తెలంగాణలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పనితీరు -- ఒక తులనాత్మక అధ్యయనం" అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని కామర్స్ విభాగాధిపతి డా. డి. హరికాంత్ పర్యవేక్షి ంచారు. పరీక్షల నియంత్రణాధికారి డా. డి. సురేష్ కుమార్ ఈ విషయాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా అనిల్ తన పరిశోధనకు సహకరించిన ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్, రిజిస్ట్రార్ సతీష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా చేనేత చైతన్య సభ పోస్టర్ ఆవిష్కరణ

హుస్నాబాద్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ఆలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర చేనేత చైతన్య సభ పోస్టర్‌ను రాష్ట్ర చేనేత ఐక్యవేదిక అధ్యక్షుడు రాపోలు వీర మోహన్, కోశాధికారి రఘు, రాష్ట్ర జిల్లాల బాధ్యులు సంయుక్తంగా విడుదల చేశారు.ఆగస్టు 5న కరీంనగర్ పద్మశాలి కళ్యాణ మండపంలో చేనేత చైతన్య సభ ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఇటీవల గెలుపొందిన మున్సిపల్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులను సన్మానించనున్నట్లు పేర్కొన్నారు.చేనేత కార్మికుల ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణ, సంక్షేమ అంశాలపై అతిథులు ఉపన్యాసం చేయనున్నారని తెలిపారు. జిల్లాల నుంచి అధిక సంఖ్యలో పద్మశాలి వర్గం, చేనేత కార్మికులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గాజుల భగవాన్ నేత, చింతకింది శ్రీనివాస్, ఎలిగేటి శ్రీనివాస్, విజయలక్ష్మి, ఉమారాణి, కుమారస్వామి, శారద, ప్రభాకర్, కోటేశ్వర్, నాగభూషణం, లక్ష్మీపతి, రజిని, అరుణ్ తేజ్, లక్ష్మీనారాయణ, రమేష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

మలయాళ స్వామి వారాల ఆరాధన



కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఏర్పడు వ్యాసాశ్రమం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ మహర్షి సద్గురు శ్రీ శ్రీ శ్రీ మలయాళ స్వామి వారల 64వ పుణ్యతిథి ఆరాధన దినోత్సవం జూలై 25న ఆషాఢ శుద్ధ ఏకాదశి సందర్భంగా జరగనుంది.వారు స్థాపించిన వ్యాసాశ్రమం దేశంలో అగ్రస్థానంలో ఉందని, శతజయంతి మహోత్సవం ఆగస్టు--సెప్టెంబర్ 2026లో ఘనంగా నిర్వహించనున్నట్లు భక్త మండలి జీ. ఉప్పల రామేశం తెలిపారు.భక్తులు శతవారి ష్కోత్సవం విజయవంతం కావాలని ప్రార్థిస్తూ, మలయాళ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ మనందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అఖండ భజన సంకీర్తన

గంగాధర, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జూలై 25 ఉదయం 8 గంటల నుంచి జూలై 26 ఉదయం 8 గంటల వరకు 24 గంటల అఖండ భజన సంకీర్తన జరగనుంది.ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి దాదాపు 10 భజన మండలులు పాల్గొని స్వామి వారిని స్తుతించనున్నాయి.ఈ కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ, గర్శకుర్తి శివరామకృష్ణ భజనమండలి, సత్యసాయి ధ్యానయోగా మండలి, హరే రామ--హరే కృష్ణ సభ్యులు, దేవి ఉత్సవ కమిటీ, అయ్యప్ప, కోలాట సభ్యులు మరియు గ్రామ ప్రజల సహకారంతో నిర్వహిస్తున్నారు.

11 కెవి ఫీడర్‌పై పనుల కారణంగా విద్యుత్ అంతరాయం

కరీంనగర్ రూరల్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): మల్కాపూర్ 11 కెవి ఫీడర్‌పై పనుల కారణంగా మల్కాపూర్, లక్ష్మీపూర్ ప్రాంతాల్లో జూలై 23న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. ప్రభావిత ప్రాంతాల ప్రజలు సహకరించాలని
ఏడీఈ గడం రఘు విజ్ఞప్తి చేశారు.

కమిషనరేట్‌ను సందర్శించిన డీఐజీ సన్‌ప్రీత్ సింగ్

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): జోన్-3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ గౌష్ ఆలం ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఇటీవల భగత్ నగర్‌లో జరిగిన డెకాయిటీ ఘటనపై డీఐజీ తీవ్రంగా స్పందించారు. నిందితులను త్వరగా పట్టుకుని చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.తరువాత సైబర్ నేరాల నియంత్రణపై డీజీపీ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీ గౌష్ ఆలంతో కలిసి పాల్గొన్నారు. సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరగాలని చర్చించారు.సందర్శనలో భాగంగా పెండింగ్ కేసులు, ఫైళ్లను పరిశీలించి వాటిని త్వరగా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఐజీ కార్యాలయ సూపరింటెండెంట్ కౌసల్య, సీసీ వేణు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అమెరికా తెలుగు అసోసియేషన్ కాన్ఫరెన్స్‌కు రఘువీర్ సింగ్ కు ఆహ్వానం

పెద్దపల్లి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): అమెరికా తెలుగు అసోసియేషన్ నిర్వహిస్తున్న 19వ బీన్నియల్ కాన్ఫరెన్స్ అండ్ యూత్ కన్వెన్షన్ జూలై 31 నుండి ఆగస్టు 2 వరకు అమెరికా మేరిల్యాండ్‌లోని బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుంది. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రెసిడెంట్ జయంత్ చల్లా, కన్వీనర్ శ్రీధర్ బానాలతో పాటు కమిటీ పెద్దలు కలిసి పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. రఘువీర్ సింగ్ ఈ కాన్ఫరెన్స్‌కు హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నీట్ పేపర్ లీకేజీపై నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్ ఖండిస్తూ మోడీ దిష్టిబొమ్మ దహనం

అమ్రాబాద్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీపై నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేసిన ఘటనకు నిరసనగా అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. నిరసనలో పాల్గొన్న నాయకులు విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు జరిగిన అన్యాయానికి కేంద్ర ప్రభుత్వం బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతి నిధులు, నిరుద్యోగులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమార్కుడా తస్మాత్ జాగ్రత్త

ఓ లంచావతారమా
నీ అవతారానికి అంతమెప్పుడు?
అయినా
కంచంలో రక్తపు కూడుకు మరిగిన
నీకు పంతమే తప్ప
అంతముంటుందా?
లిఓ అవినీతి తిమింగలమా
నీకు అమంగళమెన్నడు?
ఎందరి జీవితాలనో
గంగలో కలిపిన
దొంగవు కదా!
నిన్ను తుంగలో తొక్కుతారా...
లిగొంగళి పురుగు సీతాకోకచిలుకలా
పరివర్తన చెందినా
చిలుక పలుకులు పలికే
నీ ప్రవర్తన మారుతుందా?
లిఆదాయమే తప్ప
నీకు ఏ దయ లేదుగా...
దక్షిణలే మినహా
దాక్షిణ్యం రాదుగా...
లినీ హస్తాక్షరం కోసం
పస్తులుండేవారైనా
పుస్తెలమ్మి
పైకం చెల్లిస్తారు
నీ ఆస్తులు పెరగాలి కదా!
లిఎన్నో జీవితాల్ని
ఆర్పే నీలో
ఏమార్పు తప్ప
మార్పు ఉంటుందా?
ఏ తీర్పు వచ్చిన
నీ తీరు మారుతుందా?
లికానీ...
నీ అధర్మం
ధర్మానికి తెలుసు
నీ మర్మం
కర్మకు తెలుసు
లినీ నివాసం
ఏడంతస్తుల మేడైనా
ఆరడుగుల జాగే
నీ చివరి జాడ
పగులుతుంది
నీ పాపాల మూట
కూలుతుంది
నీ అద్దాలమేడ
విరగడవుతుంది
విర్రవీగే నీ పీడ

జష్ఠ. శ్రీనివాస్
ఉపాధ్యాయులు
కనుకుల
స్వగ్రామం :ఎలిగేడు

92.38 శాతం గణన పూర్తయింది

- తహసీల్దార్ వనజ

ఓదెల, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో ఓటరు గణన (ఎస్ఐఆర్) ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. మండల పరిధిలోని 40 పోలింగ్ కేంద్రాల్లో ఇప్పటివరకు 92.38 శాతం గణన పూర్తయిందని తహసీల్దార్ వనజ నాయక్ తెలిపారు. ఈ పురోగతితో ఓదెల మండలం జిల్లాలోనే తొలి స్థానంలో నిలిచిందని ఆమె పేర్కొన్నారు. అధికారులు, బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తూ, క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు పూర్తయిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశామని, మిగిలిన పోలింగ్ కేంద్రాల గణనను త్వరలో పూర్తి చేసి పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తామని వనజ నాయక్ వెల్లడించారు. ఓటర్లు సరైన వివరాలు అందించి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గంగాధర మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆసంపెళ్ళి వినయ్ సాగర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, విద్యార్థులపై ఢిల్లీలో పోలీసులు లాఠీచార్జ్ చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నం సరికాదని, విద్యార్థుల కష్టానికి విలువ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యా ర్థుల కుటుంబాలకు ఒక కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని, మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెం టనే రాజీనామా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అక్షయ్, మండల కమిటీ సభ్యులు నందు, అభిషేక్, వంశీ, కౌశిక్, సంతోష్, శ్రీమాన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం-డిజీఎం గిరి

యాచారం, జూలై 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్): ప్రొద్దుటూరి రామలింగయ్య గుప్తా (పీఆర్జీ) ఫౌండేషన్ పేదలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్ఆ ర్థిచ్ డిజీఎం గిరి అన్నారు. గురువారం తక్క ల్లపల్లి పరిధిలోని ఎస్ఆర్థిచ్ ఫోల్టీ ఫామ్ పీఆర్జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గస్తులైన ప్రొద్దుటూరి వెంకన్న గుప్త జ్ఞాపకార్థం పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ గుప్త ఆధ్వర్యంలో తక్కల్లపల్లి పరిధిలోని ఎస్ఆర్థిచ్ ఫోల్టీ ఫామ్ లో ఉచిత వైద్య శిబిరం డా. రాధిక ఆన్లైన్ ద్వారా పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. పీఆర్జీ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మా ట్లాడారు. మారుతున్న జీవనశైలి వల్ల వస్తున్న అనారోగ్య సమస్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల నిరుపేదలకు ఆర్థిక భారం తగ్గుతుందని డిజీఎం గిరి పేర్కొన్నారు. పీఆర్జీ ఫౌండేషన్ చేస్తున్న సామాజిక సేవను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ శిబిరంలో దాదాపు 60 మందికి షుగర్, బీపీ పరీక్షలు చేస్తున్న సామాజిక సేవను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈసీ సైడ్ ఇంచార్జీ మల్లేష్ ,మరియు శ్రీనివాస్ గౌడ్ , అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మర్రిగూడలో కాంగ్రెస్ నిరసన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దహనం

మర్రిగూడ, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల ప్రకారం గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.మర్రిగూడ కాంగ్రెస్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించిన కార్యకర్తలు రహదారిపై ధర్నా చేపట్టి, "రాహుల్ గాంధీ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం" అంటూ నినాదాలు చేశారు. అనంతరం బస్టాండ్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను ప్రతీకాత్మకంగా దహనం చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలి. ప్రజల గొంతును అణిచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు" అని పేర్కొన్నారు.పార్టీ జెండాలతో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని నినాదాలు చేశారు. నిరసన కారణంగా కొంతసేపు రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు, మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

హుజూరాబాద్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఉదయం 5 గంటలకు మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు ఆకస్మిక తనిఖీ నిర్వహించి పట్టణంలోని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. తరువాత మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి. కిషన్, ఏఈ నరేష్‌తో కలిసి ఎల్ నేనో ప్రభావ దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని వాటర్ సప్లై విభాగంతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

అడవిదేవులపల్లి కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లు

నల్లగొండ, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిహెచ్‌డబ్ల్యూ (ఎఫ్) కోర్సులో 20 సీట్లు, 6వ తరగతిలో 10 సీట్లు, 7వ తరగతిలో 3 సీట్లు ఖాళీగా ఉన్నట్లు కాలేజీ స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు.జూలై 23, 24 తేదీలలో విద్యార్థినుల నుండి దరఖాస్తులు స్వీకరించే ందుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థినులు తమ పదో తరగతి షార్ట్ మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్లు తీసుకొని కాలేజీకి వచ్చి ప్రవేశం పొందవచ్చని సూచించారు.ప్రవేశానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం 7780648942 నంబర్‌ను సంప్రదించాలని స్పెషల్ ఆఫీసర్ తెలిపారు.

రాంరెడ్డిపల్లి సర్పంచ్ నర్సింహ్మాకు జాతీయ అవార్డు

మర్రిగూడ, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రాంరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు లపంగి నర్సింహ్మ 2026 సంవత్సరానికి ఉత్తమ సర్పంచ్‌గా జాతీయ అవార్డుకు ఎంపిక య్యారు. జాతీయ అవార్డు సెలక్షన్ కమిటీ ఈ విషయాన్ని ప్రకటించింది. హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అవార్డు ఆహ్వాన పత్రాన్ని జాతీయ అధ్యక్షుడు నల్ల రామకృష్ణ అందజేశారు. ఆయన మాట్లాడుతూ, "ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమకారులు, సంఘ సేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులు అందజేస్తున్నాం" అని తెలిపారు.ఈ సంవత్సరం జూలై 26న హైదరాబాద్‌లో జరగనున్న బహుజన సాహిత్య అకాడమీ 19వ జాతీయ సదస్సు సందర్భంగా ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా, తెలంగాణ రాష్ట్రాల నుండి సుమారు 600 మంది ప్రతినిధులు ఈ కాన్ఫరెన్స్‌కు హాజరుకానున్నారు.అవార్డు లేఖ అందజేసిన వారిలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, సెలక్షన్ కమిటీ సభ్యుడు, రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం. గౌతమ్ ఉన్నారు.ఈ అవార్డు రావడంతో రా ంరెడ్డి పల్లి గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చే స్తూ, సర్పంచ్ లపంగి నర్సింహ్మను అభిన ందించారు.

సమీకృత శాఖ హారం మాంస హారం భవనం పూర్తి చేయాలని డిమాండ్

హుస్నాబాద్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):హుస్నాబాద్ పట్టణంలోని పాత ఎమ్ఆర్ఓ కార్యాలయంలో 2022లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేసిన సమీకృత శాఖ హారం మాంస హారం భవనం పనులు ఇంకా పూర్తి కాలేదు. 2.70 కోట్ల రూపాయలతో మంజూరైన ఈ భవనం పనులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత నిలిచిపోయాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.చేపల వ్యాపారులకు కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పెండింగ్‌లో ఉన్న భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని వారు విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి, చిత్తరి శ్రీనివాస్, యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, చేపల వ్యాపారులు ముద్రవేణి సుగుణ, చొప్పరి వెంకటయ్య, హరిత పెసరి నిరోషా తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్‌లో సీపీఐ నిరసనలో ఉద్రిక్తత

- దిష్టిబొమ్మ దహనం అడ్డుకునే క్రమంలో సీఐ అంజలికి గాయాలు

మహబూబాబాద్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై విద్యార్థులపై జరిగిన దమనకాండను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయ త్నించగా, పోలీసులు అడ్డుకున్నారు.దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకునే క్రమంలో రూరల్ సీఐ అంజలి చేతి వేళ్లకు ప్రమాదవశాత్తు గాయాలయ్యాయి. కాలిన గాయాలతో స్వల్పంగా బొబ్బలు ఏర్పడినట్లు సమాచారం. ఈ ఘటనలో పోలీసులు, సీపీఐ కార్యకర్తల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది.సీపీఐ నాయకులు మాట్లాడుతూ, "నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు మా ఆందోళన కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు.

సీబీఎస్ఈ ఖో-ఖో పోటీలకు ఏర్పాట్లు

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో జూలై 24 నుండి ప్రారంభమయ్యే సీబీఎస్ఈ క్లస్టర్-7 ఖో-ఖో పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థులకు కావలసిన అన్ని వనరులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అండర్-14 విభాగంలో 87 జట్లు, అండర్-17లో 55 జట్లు, అండర్-19లో 13 జట్లు పాల్గొననున్నాయి.జూలై 24 ఉదయం 11 గంటలకు చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఐఏఎస్, సీబీఎస్ఈ రీజినల్ ఆఫీసర్ జంగం సునీల్ కుమార్ ప్రారంభోత్సవానికి హాజరుకానున్నారు. ఈ పోటీలను తెలంగాణ ఖో-ఖో అసోసియేషన్ ప్రతినిధులు, జిల్లా ఖో-ఖో అసోసియేషన్ బాధ్యులు పర్యవేక్షించనున్నారు. ఇప్పటికే సీబీఎస్ఈ పరిశీలకుడు కూడా విచ్చేసి ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సమావేశంలో వి. సూర్యప్రకాశ్, ఏ. రవీందర్, పాఠశాల ప్రిన్సిపాల్, జట్ల మేనేజర్లు, కోచ్లు పాల్గొన్నారు.

మర్రిగూడలో బీజేపీ నిరసన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

మర్రిగూడ, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):ప్రధాని నరేంద్ర మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ముట్టడిని నిరసిస్తూ, మర్రిగూడ మండల కేంద్రంలో గురువారం బస్టాండ్ వద్ద బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్ నాయక్ నేతృత్వం వహించారు. ఆయన మాట్లాడుతూ, "ప్రధాని నివాసాన్ని ముట్టడించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. కాంగ్రెస్ పార్టీ తీరును ఖండిస్తూ ఈ నిరసన చేపట్టాం" అని పేర్కొన్నారు.నిరసనలో బీజేపీ సీనియర్ నాయకులు యాస అమరేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, గ్యార యాదగిరి, రవీందర్ రెడ్డి, సిలువేరు వెంకటేష్ (వీ.యస్.), వేనపల్లి శ్రీనివాసరావు, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థిని ఉన్నత చదువులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా

నల్లగొండ ,జూలై 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్): దేవరకొండకు చెందిన రోజువారీ కూలీల కుమార్తె, ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థిని జర్మనీలో మాస్టర్స్ చదివేందుకు సీటు సాధించినా ఆర్థిక పరిస్థితులు ఆమె కలకు అడ్డంకిగా మా ారాయి. ఈ విషయం తెలుసుకున్న గౌరవ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆపద్బాంధవుడిలా నిలిచారు.ఆమె పడుతున్న కష్టాన్ని, చదువుపై ఉన్న శ్రద్ధను గుర్తించిన మంత్రి 'కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్' ద్వారా వెంటనే రూ. 10,0 0,000/- (పది లక్షల రూపాయలు) ఆర్థిక సాయం అందించి ఆమె ఉన్నత చదువులకు భరోసా ఇచ్చారు.కష్టపడే తత్వం, ప్రతిభ ఉంటే పేదరికం అడ్డుకాదని.. అలాంటి పేద విద్యా ర్థుల కలలను సాకారం చేయడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎప్పుడూ ముందే ఉం టారని ఈ ఘటన మరోసారి నిరూ ించింది. ఆ విద్యార్థిని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖ రాలను అధిరోహించాలని కోరుకుంటున్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
RNI - TELTEL/2023/87644
శుక్రవారం, జూలై 24, 2026

వేములపల్లిలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

– బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన

వేములపల్లి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):ప్రధాని నరేంద్ర మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ముట్టడి, అలాగే రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్టుకు నిరసనగా వేములపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెదమాం భరత్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా పెదమాం భరత్ మాట్లాడుతూ, “నీట్ విద్యార్థుల ముసుగులో కాంగ్రెస్ పార్టీ, అల్ట్రా లెఫ్ట్, దేశ వ్యతిరేక శక్తులను కలుపుకుని మరోసారి విభజన రాజకీయాలకు తెరలేపుతోంది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, సభను వదిలి రోడ్లపై నిరసనల పేరుతో డ్రామాలు ఆడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధం” అని విమర్శించారు.అలాగే, “నీట్ అంశంపై కేంద్ర ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉన్నా, కాంగ్రెస్‌కు సరైన విషయం లేకపోవడంతో రాహుల్ గాంధీ పార్లమెంట్‌ను వదిలి అశాంతి సృష్టిస్తున్నారు. ఈ నిరసనల్లో చైనా, పాకిస్థాన్‌కు మద్దతు పలికే వ్యక్తులు, ఆర్టికల్ 370 పునరుద్ధరణ కోరేవారు, దేశ వ్యతిరేక నినాదాలు చేసే జమాతే ఇస్లామీ లాంటి వారు రాహుల్ గాంధీకి వత్తాసు పలకడం విచారకరం. ఈ దేశ వ్యతిరేక శక్తులకు తెలంగాణ ముఖ్యమంత్రి కూడా మద్దతు ఇవ్వడం అత్యంత దురదృష్టకరం” అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లమల్ల సీతారాం రెడ్డి, జవ్వాజి సత్యనారాయణ, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు బోల్లేదు లవయ్య, వార్డు సభ్యులు పెదమాం ప్రసాద్, పగిడిపల్లి సోమయ్య, సీనియర్ నాయకులు పగిళ్ల భాస్కర్, యువ నాయకులు ఇరుగుదిండ్ల నరేష్, పేరం విలేఖర్, ఆలకుంట్ల మధు, కుంచం మహేష్, సంతోష్, పాలడుగు శంకర్, కిషన్ నాయక్, గోపి, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ
క్లాక్ టవర్ వద్ద ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

నల్లగొండ, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):నీట్ పరీక్ష పేపర్ లీక్, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నల్లగొండ జిల్లా కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ జరిగింది.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ, క్లాక్ టవర్ సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం అక్కడే ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ, “ఢిల్లీలో రాహుల్ గాంధీపై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి” అని తీవ్రంగా విమర్శించారు.ఈ నిరసనలో మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రోజ్ అలీ అమేర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కనగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో కిషన్‌నగర్ పాఠశాల నూతన భవన నిర్మాణానికి గ్రామ పెద్దల విజ్ఞప్తి

షాద్‌నగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):కిషన్‌నగర్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి ఎప్పుడైనా కూలిపోతుందో తెలియని పరిస్థితుల్లో విద్యార్థులు భయాందోళనల మధ్య చదువులు కొనసాగిస్తున్నారు. ఈ దుస్థితిపై గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తూ, నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు.పెద్ద ఎత్తున గ్రామస్తులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. “ఏ దయ మీ దయ మా మీద లేదు... ఇంత నిర్లక్ష్యమా? ఇది మీకు తగదు” అంటూ గ్రామ పెద్దలు పాఠశాల పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే నూతన భవనం నిర్మించాలని కోరారు.గతంలో పాఠశాల మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ. 49 లక్షలు మంజూరు చేసినప్పటికీ, పనులు చేపట్టకుండా ఆ నిధులను తిరిగి పంపించారని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికైనా నిర్మాణం లేదా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ, “పాఠశాల భవనం సమస్యను ప్రభుత్వం దృష్టికి తప్పకుండా తీసుకెళ్తాను. విద్యార్థులకు న్యాయం జరిగేలా నా వంతు కృషి చేస్తాను” అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నర్సమ్మ నరసింహులు, ఉప సర్పంచ్ ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కట్ట వెంకటేష్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జి శ్రీనివాస్, మిద్దెల మల్లారెడ్డి, చిలకమర్రి రాములమ్మ, చించేటి శ్రీనివాస్ గౌడ్, వర్ల కాశీనాథ్, హరిశంకర్ యాదవ్, దాసరి యాదగిరి, మిద్దెల విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్

నల్లగొండ, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):నీట్ పేపర్ లీకేజీపై విద్యార్థులపై లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తూ, దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం వద్ద సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన జరిగింది. జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ, “మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 152 పేపర్లు లీక్ అయ్యాయి. ఒక్కరికి శిక్ష వేయలేదు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారు. విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలి” అని అన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన ప్రభుత్వాన్ని ప్రజలు ఖండించాలని, ప్రధాన్‌ను మంత్రివర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు బండ శ్రీశైలం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, మహ్మద్ సలీం, దండంపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

– డీఈఓ అల్వాల సత్యనారాయణమూర్తి

అనంతారం, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అల్వాల సత్యనారాయణమూర్తి సూచించారు. మహబూబాబాద్ జిల్లా అనంతారం మోడల్ స్కూల్‌లో జరుగుతున్న ఇన్-సర్వీస్ ట్రైనింగ్ ఆన్ ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఫర్ క్వాలిటీ లెర్నింగ్ త్రూ ట్రాన్స్‌ఫార్మేటివ్ క్లాస్‌రూమ్ ప్రాక్టీసెస్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన గురువారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా గణితం, ఎల్ఎఫ్ఎల్, బయోలాజికల్ సైన్స్, తెలుగు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, “నూతన బోధనా విధానాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేస్తే విద్యార్థుల అభ్యాస ఫలితాలు గణనీయంగా మెరుగుపడతాయి. శిక్షణలో నేర్చుకున్న అంశాలను కేవలం శిక్షణకే పరిమితం చేయకుండా పాఠశాలల్లో ఆచరణలోకి తీసుకురావాలి” అని సూచించారు.విద్యార్థి కేంద్రిత బోధన, కార్యాచరణ ఆధారిత అభ్యాసం, నిరంతర మూల్యాంకనం, సాంకేతికత వినియోగం, కృత్రిమ మేధ (ఏఐ) వంటి ఆధునిక సాధనాలను ఉపాధ్యాయులు సమర్థవంతంగా వినియోగించాలని ఆయన ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు పరస్పరం అనుభవాలను పంచుకుంటూ ఉత్తమ బోధనా పద్ధతులను అవలంబిస్తే విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సృజనాత్మకత పెంపొందుతాయని పేర్కొన్నారు.జిల్లాలో నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, శిక్షణ ద్వారా పొందిన విజ్ఞానాన్ని ప్రతి తరగతి గదిలో అమలు చేసి విద్యార్థుల అభ్యాస స్థాయిని పెంచేందుకు కృషి చేయాలని డీఈఓ సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శిక్షణ నిర్వాహకులు ఏసీజీఈ మండల శ్రీరాములు, క్వాలిటీ కోఆర్డినేటర్ ఎం. వెంకటేశ్వర్లు, డీఎస్ఓ అప్పారావు, రిసోర్స్ పర్సన్లు యాకయ్య, జూమ్య లాల్, వేద ప్రశాంత్, తండా హరీష్, సురేష్, మంగు బాలాజీతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యానగర్ కాలనీలో వైభవంగా ఆషాఢ గోరింటాకు పండుగ

నల్లగొండ, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):నల్లగొండ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో పార్క్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు ఆషాఢ మాస గోరింటాకు పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు.పార్కులో గౌరీదేవి, గోరింటాకు చెట్టుకు ప్రత్యేక పూజలు జరిపి, గోరింటాకు ఆకులను సంప్రదాయబద్ధంగా చేతులకు అలంకరించుకున్నారు. భక్తిశ్రద్ధలతో పరస్పరం గోరింటాకు పెట్టుకుని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. అనంతరం వనభోజనాలు నిర్వహించి ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అబ్బగోని కవితా రమేష్, చకిలం సంధ్యారాణి, గాయత్రి, గోవిందమ్మ, పద్మ, రజిని, లీలాదేవి, లక్ష్మి, ఉమా, సత్యమ్మ, భవాని, రేణుక, నీలిమ, యాదమ్మ, విజయలక్ష్మి, రజిత, గీత,
తులసి తదితర మహిళలు పాల్గొన్నారు.

బోగస్ ఓటర్లపై కాంగ్రెస్ పోరు.. కమిషనర్‌కు వినతి

ఆమనగల్లు, జూలై 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్): ఆమనగల్లు మున్సిపాలిటీలో బోగస్ ఓటర్లను, ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి అక్రమంగా ఓటరు జాబితాలో నమోదైన వారి పేర్లను వెంటనే తొలగించి ఓటరు జాబితాను ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆమనగల్లు మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డికి మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం లతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానికంగా నివాసం లేని వారు, ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి అక్రమంగా నమోదు చేసుకున్న వారి పేర్లను సమగ్రంగా పరిశీలించి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించబడేలా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సమగ్ర పరిశీలన నిర్వహించి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిత విజయ్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, కొండల్ రెడ్డి, అలీమ్ నాజర్, రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల హక్కుల కోసం నేడు రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

– బంద్‌ను విజయవంతం చేయాలని యండి ఫరీద్ పిలుపు

ఆమనగల్, జూలై 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్): దేశవ్యాప్తంగా విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలు, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, విద్యా వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నేడు (జూలై 24) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎన్ఎస్యూఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి యండి ఫరీద్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఎన్ఎస్యూఐతో పాటు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్,పీడీఎస్యూ తదితర విద్యార్థి సంఘాలు సంయుక్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయని తెలిపారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విద్యార్థుల హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా రాష్ట్రంలోని విద్యార్థులు బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థుల గొంతును అణచివేసే ప్రయత్నాలను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటామని అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, ఎన్టీఏను రద్దు చేయాలని, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై జరిగిన నిర్బంధ చర్యలు, విద్యార్థులపై లాఠీచార్జ్ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజాస్వామ్యవాదులు బంద్‌కు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహేష్, సలీం, గణేష్,
అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యం

– కమలనగర్ పాఠశాలను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్

ఆమనగల్లు, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం మున్సిపాలిటీ ప్రాధాన్యమని మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ అన్నారు. గురువారం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని కమలనగర్ ప్రభుత్వ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, కౌన్సిలర్ అనూష శ్రీశైలంతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాలలో నెలకొన్న సమస్యలు, అవసరమైన మౌలిక సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలను దశలవారీగా కల్పించి, పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని చైర్మన్ పత్య నాయక్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ ఆంజనేయులు, కౌన్సిలర్ మహేష్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో ఆమనగల్లు లయన్స్ క్లబ్‌కు గుర్తింపు

– ప్రజాసేవలో కొత్త అధ్యాయానికి శ్రీకారం
– అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ

ఆమనగల్లు, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లును అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేస్తామని క్లబ్ అధ్యక్షుడు లయన్ ఎంగలి బాలకృష్ణ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సమాజ సేవను మరింత విస్తృతం చేస్తూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి కోసం వాటర్ ట్యాంకుల ఏర్పాటు, విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించడం, అవసరమైన ప్రాంతాల్లో బస్ షెల్టర్ల ఏర్పాటు వంటి ప్రజోపయోగ కార్యక్రమాలను చేపడతామని వెల్లడించారు. అలాగే విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, యువత ప్రోత్సాహం, సామాజిక సేవ రంగాల్లో వినూత్న కార్యక్రమాలు అమలు చేసి లయన్స్ క్లబ్ సేవలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని చెప్పారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ సందడి నరేందర్ రెడ్డి, మాజీ జిల్లా గవర్నర్ లయన్ జి. చెన్నకేశవ రెడ్డి, లయన్ ఐ హాస్పిటల్ చైర్మన్ డా. వి. దామోదర్ రెడ్డి హాజరై క్లబ్ సేవలను అభినందిస్తూ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి లయన్ జి. శ్రీనివాస్ గుప్తా, జిల్లా చైర్మన్ లయన్ జూలూరి రమేష్‌తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా ఉప్పల వెంకటేష్ ట్రస్ట్

– ఇంటి నిర్మాణానికి స్టీల్, సిమెంట్ అందజేత

ఆమనగల్లు, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): సమాజ సేవలో మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుతూ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆమనగల్ మున్సిపాలిటీ 12వ వార్డుకు చెందిన నిరుపేద కుటుంబానికి ఇంటి నిర్మాణానికి అవసరమైన స్లాబ్ పనుల కోసం స్టీల్, సిమెంట్ లను గురువారం అందజేశారు. పసుపులేటి లక్ష్మమ్మ--వెంకటేష్ దంపతుల ఇంటి నిర్మాణం పూర్తి కావడానికి ట్రస్ట్ ద్వారా సహాయం అందించిన సందర్భంగా కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలకు అవసరమైన సమయంలో అండగా నిలవడమే ట్రస్ట్ లక్ష్యమని, సేవా కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని ఉప్పల వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో 12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ నాగిళ్ల జగన్తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

తీజ్ పండుగకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఘన ఆహ్వానం

- బోయినిగుట్ట తండా ప్రజల ఆహ్వానం..
26న వేడుకలకు రావాలని వినతి

ఆమనగల్లు, జూలై 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్): సరికొండ గ్రామపంచాయతీ పరిధిలోని బోయినిగుట్ట తండాలో ఈ నెల 26న నిర్వహించనున్న సంప్రదాయ మొలకల పండుగ (తీజ్ పండుగ) వేడుకలకు హాజరుకావాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని బోయినిగుట్ట తండా ప్రతినిధులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. సర్పంచ్ అద్దాల మహేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానిస్తూ, కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమానికి విచ్చేసి గిరిజన ప్రజలను ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే ఆహ్వానాన్ని సానుకూలంగా స్వీకరించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినిగుట్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండా పెద్దలు, సరికొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ/ఎంపీటీసీ అద్దాల రాములు, నేనావత్ చంద్రు, చినావత్ కిషన్, గోపాల్, నేనావత్ మోతీలాల్, నేనావత్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సమిష్టి కార్యాచరణ అవసరం

- నీటి సంరక్షణ, గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ఎంపీడీఓ జైరామ్ విజయ్

ఆమనగల్లు, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమనగల్ ఎంపీడీఓ జైరామ్ విజయ్ అన్నారు. తెలంగాణ శాసనసభ స్పీకర్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఆమనగల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఎల్‌నినో కాంటింజెన్సీ ప్రణాళిక, గ్రామపంచాయతీ అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కరవు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ చెరువుల అభివృద్ధి, వర్షపు నీటి సంరక్షణ, సోక్‌పిట్ల నిర్మాణం

ద్వారా భూగర్భ జలాల పెంపు, తక్కువ నీటితో సాగయ్యే పంటలు, ఉద్యానవన పంటలు, కూరగాయల సాగు విస్తరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు స్వయం సహాయక సంఘాలను నీటి సంరక్షణ, పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, గ్రామస్థాయి అవగాహన కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని అధికారులను ఆదేశించారు. భగీరథ, ఆకుతోటపల్లి, మెద్దిగడ్డ తండా గ్రామాల్లో మిషన్ భగీరథ తాగునీటి సమస్యలు, పలు గ్రామాల్లో విద్యుత్ సమస్యలను సమీక్షించి సంబంధిత శాఖలు వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. "ప్రతి నీటి బొట్టును సంరక్షించడం.. ప్రతి గ్రామాన్ని కరవు పరిస్థితులకు సిద్ధం చేయడం మనందరి బాధ్యత" అని ఎంపీడీఓ జైరామ్ విజయ్ పేర్కొన్నారు. సమావేశంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన పాపిశెట్టి రాము

- చికిత్సకు ఆర్థిక సాయం..
కుటుంబానికి అండగా ఉంటానని భరోసా

ఆమనగల్లు, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
తలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన సంగెం శ్రీను వెల్దండ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘసేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ పాపిశెట్టి రాము ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎలాంటి ఆందోళన చెందవద్దని,

తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. మానవత్వంతో స్పందిస్తూ ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్, రాకేష్, వెంకట్, కొర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి

కల్వకుర్తి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
తలపూరు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా చేపట్టి వినతిపత్రం అందజేసిన ఏఐకేఎస్ తెలంగాణ రైతు సంఘం నాయకులు, స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజనేయులు, బాల్‌రెడ్డి మాట్లాడుతూ, "దేశభక్తి ముసుగులో అధికారంలోకి వచ్చిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం భారత సార్వభౌమత్వాన్ని, రైతుల ప్రయోజనాలను విదేశీ సామ్రాజ్యవాద దేశాలకు తాకట్టు పెడుతోంది. భారీ సబ్సిడీలు పొందిన విదేశీ వ్యవసాయ ఉత్పత్తులను మన దేశంలోకి డంప్ చేయడం ద్వారా స్థానిక రైతుల జీవనోపాధిని దెబ్బతీసే కుట్రకు తెరలేపింది" అని విమర్శించారు.ప్రత్యేకంగా తెలంగాణలో పత్తి రైతులు, పాల ఉత్పత్తిదారులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటారని, వినియోగదారులకూ నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. బహుళ జాతి కంపెనీలకు వ్యవసాయాన్ని తాకట్టు పెట్టకుండా, స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి. ఆంజనేయులు, నాయకులు సత్యనారాయణ, మోకరాల మాజీ సర్పంచ్ వాసుదేవ్, శ్రీనివాసులు, దొడ్ల గాలయ్య, భీమయ్య పాల్గొన్నారు.

మాజీ సర్పంచులను పరామర్శించిన గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
కల్వకుర్తి మండలంలోని మార్చల గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు అల్వాల్ రెడ్డి, వట్టెపు కృష్ణయ్యలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గురువారం వారి నివాసంలో పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, "గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు. ఎలాంటి ఆందోళన అవసరం లేదు, ధైర్యంగా ఉండాలి" అని మనోధైర్యం కల్పించారు. ముఖ్యంగా వట్టెపు కృష్ణయ్య కాలికి గాయమైన విషయం తెలుసుకొని ఆయనను పరామర్శించి త్వరగా

కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోకమల్ల అనిల్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫీజుల బకాయి బీజేపీ లడాయి పోస్టర్ ఆవిష్కరణ

కల్వకుర్తి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ సమీపంలో గురువారం భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో (ఫీజుల బకాయి బీజేపీ లడాయి) పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్ సమక్షంలో యువ నాయకుడు బోల్గం దివాకర్ గౌడ్, పున్న దినేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దివాకర్ గౌడ్ మాట్లాడుతూ, "తెలంగాణలో 15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బీజేపీ ధర్మయుద్ధం చేస్తోంది" అని అన్నారు .రాబోయే రోజుల్లో విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటం చేపట్టేందుకు బీజేపీ పార్టీ, యువ మోర్చా అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

జర్నలిస్టులు సమాజానికి సేవ చేసే బాధ్యతను చేపట్టాలి

కల్వకుర్తి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సమాజ సేవే లక్ష్యంగా జర్నలిస్టులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసి మానవత్వాన్ని చాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ జర్నలిస్టు విరువెంటి ప్రహ్లాద్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు దస్తగిరి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శివరాం, శ్యామ్ సుందర్ హాజరయ్యారు. ముందుగా ఆసుపత్రిలో రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సీనియర్

జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ మాట్లాడుతూ, "జర్నలిస్టులు కేవలం వార్తలను అందించే వారే కాదు, సమాజానికి సేవ చేసే బాధ్యతను కూడా నిర్వర్తించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం" అని అన్నారు.జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్, బీమా, ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాల అమలులో టీజేఏ మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘ బలం అని, ప్రతి ఒక్కరూ సంఘ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో టీజేఏ నాయకులు మహమ్మద్ యూసుఫ్ బాబా, ప్రసాద్ గౌడ్, తస్లీమొద్దీన్, చిగుళ్లపల్లి మధు, యాదగిరి, హాసన్, అశోక్ గౌడ్, బాల్ రాజు, ఆవ గణేష్, హబీబ్, కంఠం దామోదర్, పాండు బాలచందర్, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఉపాధ్యాయులే కీలకం

కల్వకుర్తి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు విద్యార్థుల సంఖ్యను పెంచే బాధ్యత ఉపాధ్యాయులదే అని జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ అన్నారు. గురువారం ఆయన నాగర్‌కర్నూల్ జిల్లాలోని తెల్కపల్లి, లింగాల మండలాల్లో పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి బోధన, హాజరు, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి అంశాలను పరిశీలించారు.ఉపాధ్యాయులు వినూత్న బోధనా పద్ధతులను అవలంబించి విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించి, ప్రతి ఒక్కరి అభ్యాస స్థాయిని నిరంతరం అంచనా వేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో పరిశు

భ్రత, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంపొందించేలా నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని స్పష్టం చేశారు.లింగాల కేజీబీవీని సందర్శించిన డీఈఓ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అప్పాయిపల్లి ఎంపీయూపీఎస్‌లో విద్యార్థుల నమోదు పెంపుతో పాటు నాణ్యమైన బోధన అందిస్తున్న ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండెంట్ సుజాత, ఏఎంఓ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముప్పిరితోటకు బస్సు సౌకర్యం కల్పించిన ప్రభుత్వ విప్ విజయరమణారావు

ఎలిగేడు, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ముప్పిరితోట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. గురువారం డిపో మేనేజర్ కవితతో కలిసి గోదావరిఖని నుండి ముప్పిరితోట మీదుగా గర్రెపల్లి వరకు నడిచే ఆర్టీసీ బస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా పెద్దపల్లిలో ఆర్టీసీ డిపో ఏర్పాటుకు ప్రయత్నం జరగలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి 2024 డిసెంబర్‌లో బహిరంగ సభలో డిపో ఏర్పాటు ప్రకటన చేయించాం. రానున్న రెండు నెలల్లో దేవి నవరాత్రుల సందర్భంగా పెద్దపల్లిలో డిపో ప్రారంభిస్తాం" అని

తెలిపారు.గ్రామం మీదుగా రూ. 12 కోట్ల నిధులతో నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనులను త్వరలో పూర్తి చేస్తామని, ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు, ఆరు నెలల్లో రాష్ట్రంలో మూడు లక్షల పింఛన్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి మాట తప్పకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ మారం రాయమల్లు, తహసిల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కర్ రావు, సింగిల్ విండో చైర్మన్ సామ రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దుగ్యాల సంతోష్ రావు, నాయకులు రామిడి వెంకట్రామిరెడ్డి, వెంకటేశ్వరరావు, దేవురాజు, పలు గ్రామాల సర్పంచులు, మహిళలు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తా చాటాలి ఎమ్మెల్యే గిత్త జయసూర్య

నందికొట్కూరు, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్షిప్--2026లో భాగంగా క్రీడా పోటీలను నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఇలాంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయి. విజయం--పరాజయాలను సమానంగా స్వీకరిస్తూ ప్రతిభను ప్రదర్శించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో నందికొట్కూరు పేరు నిలబెట్టాలి" అని ఆకాంక్షించారు.ఆగస్టు 26 వరకు నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఈ పోటీలు కొనసాగుతాయని, అండర్-17, అండర్-19 విభాగాలకు చెందిన బాలురు, బాలికలు 12 క్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ప్రకటించింది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు,
స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
RNI - TELTEL/2023/87644
శుక్రవారం,
జూలై 24, 2026

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం ఎమ్మెల్యే కసిరెడ్డి

కల్వకుర్తి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న రిలీఫ్ ఫండ్ పేదలకు భరోసానిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్‌లోని తన నివాసంలో కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని వెల్దండ, కల్వకుర్తి, కడ్తాల్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం కడ్తాల్ మండలం సరికొండ గ్రామపంచాయతీ పరిధిలోని బోయినగుట్ట తండవాసులు నిర్వహిస్తున్న తీజ్ పండుగకు ఆహ్వానం అందుకున్న ఎమ్మెల్యే, ఈ నెల 26న హాజరవుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వరుణ యాగం పూర్ణాహుతి వర్షాల కోసం ప్రార్థన

యాదగిరిగుట్ట, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన వరుణ యాగం చివరి రోజు పూర్ణాహుతి కార్యక్ర మంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థిం చారు.అంతకుముందు వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆశీర్వచనం మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు వేదాశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదం, లడ్డు ప్రసాదం అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, “వరుణ యాగం అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమం. వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు నిండిపోవాలి. రైతులు సుభిక్షంగా ఉండాలి” అని ఆకాంక్షి ంచారు .మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాలలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వరుణ యాగాలు జరుగుతున్నాయని, ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావాన్ని నివారించేందుకు దేవుని ప్రార్థిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో ఆకతాయిలను పోలీసులు అరికట్టాలి ఎమ్మెల్యే గిత్త జయసూర్య

నందికొట్కూరు, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):నందికొట్కూరు ఆర్టీసీ బస్టాండ్‌లో గురువారం ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ప్రయా ణికులకు మెరుగైన సేవలు అందించాలని ఆర్టీసీ సిబ్బందిని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఆర్టీసీ సేవలు ప్రజలకు భారం కాకూడదు. బస్టాండ్ ఆవరణంలో మరుగుదొడ్లు, మూత్రశాలలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ముఖ్యంగా ఉదయం--సాయంత్రం ఆకతాయిలను అరికట్టేందుకు టౌన్ పోలీస్ సిబ్బంది నిఘా పెట్టాలి” అని ఆదేశించారు.ఆటోలు, బైక్ పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాల్లోనే స్టాండ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బస్టాండ్‌లో తినుబండారాలు, కూల్‌డ్రింక్స్, తాగునీరు ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలన్నారు. అనంతరం ప్రయాణికులతో మాట్లాడి ఆర్టీసీ సిబ్బంది అందిస్తున్న సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు, టౌన్ సీఐ అశోక్ కుమార్, ఎస్సై సురేష్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనం ఉన్నప్పటికీ అద్దె భవనం ఎందుకు సీపీఎం కొంగర వెంకటేశ్వర్లు

నందికొట్కూరు, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):కొణిదెల గ్రామ ఎస్సీ కాలనీలో శిధిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ అంగన్‌వాడీ భవనాన్ని సీపీఎం నాయకుడు కొంగర వెంకటేశ్వర్లు గురువారం గ్రామస్తులు మౌలాలి, ఈశ్వరయ్య, జయన్నతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రభుత్వానికి చెందిన అంగన్‌వాడీ భవనం ఉన్నప్పటికీ కేంద్రాన్ని అద్దె భవనంలో నిర్వహించడం దురదృష్టకరం. వెంటనే మరమ్మతులు చేపట్టి అదే భవనంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని కొనసాగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి” అని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భవనం ఉండగా అద్దె భవనానికి నిధులు వెచ్చించడం ప్రజాధన దుర్వినియోగమని ఆయన తీవ్రంగా విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సీపీఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫైబర్ వల్ల శరీరానికి కలిగే ప్రయోజనాలేంటి.. ఎంత మోతాదులో రోజూ తీసుకోవాలి..

ఫైబర్ శరీరానికి అత్యంత అవసరమైన పోషకాలలో ఒకటి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం, పేగుల ఆరోగ్యాన్ని కాపాడడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం, ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంచడం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అయినప్పటికీ చాలామంది రోజూ అవసరమైనంత ఫైబర్ తీసుకోలేకపోతున్నారు. రోజూ తినే అన్నంలో ఒక కప్పు పచ్చిబఠానీలను కలిపితే ఫైబర్, ప్రోటీన్ రెండింటినీ సులభంగా పెంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇలా ఒక కప్పు పచ్చిబఠానీలను కలపడం ద్వారా ఒక్క భోజనంలోనే సుమారు 10 గ్రాముల ఫైబర్, 8.6 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. ఈ కలయిక ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో తరచూ ఆకలి వేయడం తగ్గడంతోపాటు అనవసరంగా చిరుతిండ్లు తినే అలవాటు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా సమతుల్యంగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల పేగుల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.రోజుకు ఎంత ఫైబర్ అవసరం..తాజా పచ్చిబఠానీలు అందుబాటులో లేకపోతే ఫ్రోజన్ గ్రీన్ పీస్‌ను కూడా ఉపయోగించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. పోషక విలువల్లో పెద్దగా తేడా ఉండదని చెబుతున్నారు. అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ క్యాన్సర్ రీసెర్చ్ ప్రకారం, చాలా మంది పెద్దలకు రోజుకు సుమారు 30 గ్రాముల ఫైబర్ అవసరం. రోజువారీ ఆహారంలో కొన్ని చిన్న మార్పులు చేయడం ద్వారా ఈ లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చు. తెల్ల బ్రెడ్, తెల్ల బియ్యం, సాధారణ పాస్తాకు బదులుగా గోధుమ బ్రెడ్, బ్రౌన్ రైస్, క్వినోవా వంటి సంపూర్ణ ధాన్యాలను ఎంచుకోవడం వల్ల ప్రతి భోజనంలో ఫైబర్ పరిమాణం పెరుగుతుంది. కొనుగోలు చేసే సమయంలో ప్యాకెట్‌పై హోల్ గ్రెయిన్ ప్రధాన పదార్థంగా ఉందో లేదో పరిశీలించడం మంచిది. బీన్స్, కందిపప్పు, శనగలు వంటి పప్పుధాన్యాలను కూరలు, పులుసులు, సలాడ్లలో చేర్చడం ద్వారా కూడా ఫైబర్ తీసుకునే పరిమాణం గణనీయంగా పెరుగుతుంది.అల్పాహారంలో..ఉదయం అల్పాహారంలో ఓట్‌మీల్, స్మూతీలు లేదా పెరుగులో ఒక టేబుల్ స్పూన్ చియా గింజలు కలిపితే అదనపు ఫైబర్ లభిస్తుంది. ఆపిల్, బేరి, బంగాళాదుంప వంటి వాటిని సాధ్యమైనంత వరకు తొక్కతోనే తినడం మంచిది. అలాగే బాదం, పిస్తా, నూనె లేకుండా తయారు చేసిన పాప్‌కార్న్ వంటి ఆరోగ్యకరమైన చిరుతిండ్లు కూడా రోజువారీ ఫైబర్ అవసరాన్ని తీర్చడంలో సహాయపడతాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

రోజంతా కూర్చుని పనిచేసేవారు గంటకోసారి 5 నిమిషాల పాటు వాకింగ్ చేయాలి..

రోజంతా ఎక్కువసేపు ఒకేచోట కూర్చుని పనిచేయడం ఆధునిక జీవనశైలిలో సాధారణమైపోయింది. అయితే ఈ అలవాటు ఊబకాయం, మధుమేహం, గుండెజబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని ఇప్పటికే అనేక అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. తాజాగా నిర్వహించిన పరిశోధన ప్రకారం, ప్రతి గంటకు ఐదు నిమిషాల పాటు నడవడం ద్వారా ఈ ప్రమాదాలను కొంతవరకు తగ్గించడంతోపాటు అలసటను తగ్గించి మానసిక ఉల్లాసాన్ని పెంచుకోవచ్చని తేలింది. ఈ అధ్యయన ఫలితాలను బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్లో ప్రచురించారు. ఇందులో గంటకోసారి ఐదు నిమిషాల నడక విరామం తీసుకోవడం ఆచరణలో సాధ్యమే కాకుండా, ఆరోగ్యపరంగా కూడా అత్యంత ప్రయోజనకరమైన పద్ధతిగా గుర్తించారు. అంతేకాకుండా, ఈ చిన్న విరామాలు ఉద్యోగుల పనితీరును ఏమాత్రం దెబ్బతీయలేదని పరిశోధకులు వెల్లడించారు.ఎక్కువసేపు కదలకుండా ఉంటే..ఎక్కువసేపు కదలకుండా కూర్చోవడం ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారిందని పరిశోధకులు పేర్కొన్నారు. దీనివల్ల ఊబకాయం, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు మాత్రమే కాకుండా అకాల మరణ ప్రమాదం కూడా పెరిగే అవకాశం ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో తరచూ లేచి కదలడం వల్ల కలిగే ప్రయోజనాలను వాస్తవ పరిస్థితుల్లో అంచనా వేయడానికి ఈ అధ్యయనం నిర్వహించారు. ఈ పరిశోధనలో భాగంగా 19,300 మందికి పైగా ఉద్యోగుల వివరాలను విశ్లేషించారు. వారిలో సుమారు 11,484 మంది వరుసగా 14 రోజుల పాటు ప్రతి 30 నిమిషాలకు, 60 నిమిషాలకు లేదా 120 నిమిషాలకు ఒకసారి ఐదు నిమిషాల నడక విరామాన్ని స్వచ్ఛందంగా ఎంచుకుని పాటించారు. దీనికి ముందు ఏడు రోజుల పాటు వారు తమ సాధారణ దినచర్యనే కొనసాగించారు.
వాకింగ్‌తో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు..21 రోజుల పరిశోధన కాలంలో ప్రతిరోజూ నిర్వహించిన సర్వే ద్వారా పాల్గొనేవారిలో అలసట, మానసిక స్థితి, పనితీరులో వచ్చిన మార్పులను పరిశీలించారు. మూడు రకాల విరామాలూ ఆచరణలో సాధ్యమేనని, ప్రజలు సులభంగా అంగీకరించగలరని ఫలితాలు వెల్లడించాయి. అయితే ప్రతి రెండు గంటలకు ఒకసారి విరామం తీసుకోవడం అమలు పరంగా సులభమైనప్పటికీ, ఆరోగ్య ప్రయోజనాల పరంగా తక్కువ ప్రభావాన్ని చూపింది. ప్రతి 30 నిమిషాలకు ఒకసారి విరామం తీసుకున్నవారిలో అలసట తగ్గడం, మానసిక ఉల్లాసం పెరగడం అత్యధికంగా కనిపించినప్పటికీ, దానిని క్రమం తప్పకుండా పాటించడం చాలామందికి కష్టంగా అనిపించింది. ఈ నేపథ్యంలో ప్రతి గంటకు ఒకసారి ఐదు నిమిషాల నడక విరామం తీసుకోవడం ఉత్తమ ఎంపికగా పరిశోధకులు పేర్కొన్నారు. ఇది అమలు చేయడానికి సులభంగా ఉండటంతో పాటు అలసటను తగ్గించడం, మంచి మానసిక స్థితిని పెంపొందించడం వంటి ప్రయోజనాలను సమతుల్యంగా అందించిందని వెల్లడించారు. అంతేకాకుండా, ఈ చిన్న నడక విరామాలు ఉద్యోగుల పనితీరుపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపలేదని చేసింది.

దేవరకొండలో నాటుసారా స్థావరాలపై దాడులు ఆరుగురి అరెస్టు

దేవరకొండ, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):దేవరకొండ మండల పరిధిలోని పలు గ్రామాల్లో అక్రమ నాటుసారా తయారీ, నిల్వ, రవాణాపై ఉక్కుపాదం మోపుతూ హైదరాబాద్ స్టేట్ టాస్క్ ఫోర్స్, నల్గొండ ఎన్ఫోర్స్‌మెంట్, దేవరకొండ ఎస్‌హెచ్‌ఓ బృందాలు సంయుక్తంగా విస్తృత తనిఖీలు చేపట్టాయి. ఎద్దంపల్లి, పూసలారంతండా, లచ్యతండా, పాత్లావత్ తండా, మేగ్య తండా, దేవరకొండ గ్రామాల్లో ఏకకాలంలో దాడులు జరిపి మొత్తం ఆరు కేసులు నమోదు చేసి, ఆరుగురిని అరెస్టు చేశారు.తనిఖీల్లో 14 లీటర్ల నాటుసారా, 70 కిలోల నల్లబెల్లం, 90 కిలోల పట్టిక స్వాధీనం కాగా, 400 మిల్లీ లీటర్ల ఫెర్మెంటెడ్ వాష్‌ను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అధికారులు మాట్లాడుతూ, మండలంలో ఎవరైనా నాటుసారా తయారీ లేదా విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేస్తూ, నాటుసారా తయారీకి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఎక్సైజ్ శాఖకు లేదా పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు.

దేవరకొండలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు

దేవరకొండ, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభ్యత్వం స్వీకరించారు.ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ, “విద్యార్థుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్య పరిరక్షణ, సమాన విద్యా అవకాశాల కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తోంది. విద్యను వ్యాపార వస్తువుగా మార్చే విధానాలను వ్యతిరేకించడం మా ప్రధాన లక్ష్యం” అని అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు సమాజంపై అవగాహన పెంచుకుని, తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొత్త సభ్యులను సంఘంలోకి ఆహ్వానించి, విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయాలని సంకల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్, గోరల్ల మహేష్, గణేష్, ప్రణయ్, కార్తీక్, శివ, అశ్రఫ్, శివాని, అనుప్రియ, సౌందర్య, అఖిల, అంజల్లి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం అందజేసిన జైపాల్ యాదవ్

కల్వకుర్తి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కల్వకుర్తి మండల తుర్కలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మూషపాకుల రామకృష్ణ ఇటీవల అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ గురువారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శిం చారు.రామకృష్ణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జైపాల్ యాదవ్, అధైర్యపడవద్దని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యం పట్ల ఎలాంటి ఆందోళన అవసరం లేదని ధైర్యం చెప్పి, అవసరాల నిమిత్తం రూ. 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

నీట్ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

కల్వకుర్తి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):దేశవ్యాప్తంగా నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు, పేపర్ లీక్ ఆరోపణలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చాయని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. దీనికి పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థుల శాంతియుత ఆందోళనలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొంటూ, “ఒడిశాలో ఏబీవీపీ నాయకుడిగా ఉన్నప్పుడు పేపర్ లీక్‌లపై ఉద్యమాలు చేసిన ప్రధాన్, నేడు విద్యార్థుల ఆవేదనను పట్టించుకోకపోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం” అని విమర్శించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును అణచివేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే సీరి యస్‌గా తీసుకుని పారదర్శక చర్యలు చేపట్టాలని, రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జోక్యం చేసుకుని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆవేదనను పట్టించుకోకపోతే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగి శ్రీలంకలో జరిగినట్లే ప్రజా ఉద్యమాలు ఉధృతమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్య క్షు డు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్లు శ్రీకాంత్ రెడ్డి, కోడెల గణేష్, చంద్రకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలలో పరిశు భ్రతపై అవగాహన కార్యక్రమం

హుస్నాబాద్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): పురపాలక సంఘ సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో "సఫాయి అప్నా బీమారి భగావో" కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ప్రతిరోజూ చేతులు శుభ్రంగా కడుకోవాలని, డయేరియా వంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, మున్సిపల్ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం

హుస్నాబాద్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. వర్షాలు ఆలస్యమవుతున్నందున తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, పశుగ్రాసం కొరత లేకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. కరువు పరిస్థితుల్లో ఆరుతడి పంటలు వేసుకోవాలని, ఉద్యానవనంలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు. గ్రౌండ్ వాటర్ తగ్గిపోతున్నందున ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా నీటి నిల్వలు పెంచాలని, ప్రతి వర్షపు చుక్కను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు, గ్రామీణ స్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారులు కలిసి పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిద్దిపేట కలెక్టర్ హైమావతి, కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా, హనుమకొండ కలెక్టర్ చాహత్ బజ్పేయి, అదనపు కలెక్టర్లు, మూడు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత - శ్రీనివాస్

గన్నేరువరం, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): వనమహోత్సవం సందర్భంగా మాదాపూర్ గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్ అంతర్గత రహదారులు, కాలువల వెంట మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నేడు నాటిన ప్రతి మొక్క భావితరాలకు ప్రాణవాయువును అందించే సంపదగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామాన్ని హరితహారం గా తీర్చిదిద్దేందుకు మొక్కలు నాటి
వాటిని సంరక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

శాతవాహన విశ్వవిద్యాలయం ఉర్దూ విభాగం ఆధ్వర్యంలో ఉర్దూ వర్క్‌షాప్

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శాతవాహన విశ్వవిద్యాలయం ఉర్దూ విభాగం ఆధ్వర్యంలో డిజిటల్ ఉర్దూ సాధనాలు, కాలిగ్రఫీ, ఆధునిక ఆర్థోగ్రఫీపై రెండు రోజుల వర్క్‌షాప్ ప్రారంభమైంది. ప్రిన్సిపాల్ ఆఫ్సర్ ఉస్మానీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ. సురేష్ కుమార్, ఉర్దూ విభాగాధిపతి డాక్టర్ మహమ్మద్ అబ్రార్ ఉల్ బాఖీ ముఖ్య అతిథులుగా హాజరై డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా డిజిటల్ అక్షరాస్యత, కంప్యూటర్ సహాయక అనువాదం, కాలిగ్రఫీపై ఆచరణాత్మక శిక్షణ అందించడమే లక్ష్యమని తెలిపారు.మౌలానా ఆజాద్ ఉర్దూ విశ్వవిద్యాలయం ఆచార్యులు ఎం. అబ్దుస్ సమీ సిద్ధిఖీ, సిద్దిపేట ప్రభుత్వ కళాశాల డాక్టర్ కలీం మొహియుద్దీన్ సాంకేతిక సమావేశాల్లో డిజిటల్ సాధనాలు, అనువాద సూత్రాలపై శిక్షణ ఇచ్చారు. ఈ వర్క్‌షాప్‌లో విశ్వవిద్యాలయ ఉర్దూ విభాగం అధ్యాపకులు, మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చాయ్ పే చర్చ కార్యక్రమం

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నీట్ పరీక్షల లీకేజీపై దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన చేస్తున్న సమయంలో, విద్యార్థులపై లాఠీచార్జ్, టియర్ గ్యాస్ దాడులను తీవ్రంగా ఖండిస్తూ సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమం జరిగింది.కలెక్టరేట్ రోడ్డులోని సిరి టీ హోటల్ వద్ద జరిగిన ఈ చర్చలో మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులపై దమననీతి ప్రదర్శించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు కాంగ్రెస్ నేతలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమేనని ఆయన మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజలు గమనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు, వైద్యులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పీఏ వంగల మురళీధర్ రెడ్డి సహా ఐదుగురిపై క్రిమినల్ కేసు నమోదు

గన్నేరువరం, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలోని ఎల్ఎండి కాలనీలో ఈ నెల 14న పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న రాజేందర్ రెడ్డి తొమ్మిది రోజుల పాటు చికిత్స పొందుతూ మృతి చెందడంతో ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో ఎల్ఎండి పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే పీఏ వంగల మురళీధర్ రెడ్డి సహా ఐదుగురిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఏ1గా మురళీధర్ రెడ్డి, ఏ2గా మహమ్మద్ సాదిక్, ఏ3గా వంగల రవీందర్ రెడ్డి, ఏ4గా పైడిమల్ల మల్లేశం, ఏ5గా బిగ్గుల శ్రావణ్‌లను చేర్చారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి పోలీసులు చర్యలు ప్రారంభించారు.గుండ్లపల్లి గ్రామానికి మృతదేహాన్ని తరలించే సమయంలో బంధువులు రోడ్డుపై బైఠాయించి న్యాయం జరిగే వరకు కదలబోమని హెచ్చరించడంతో రాజీవ్ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. మార్గమధ్యంలో పీఏ మురళీధర్ రెడ్డి ఇంటి వద్ద ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు లాఠీచార్జ్ చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. మృతుని భార్య సమత మాట్లాడుతూ నిందితులను అరెస్టు చేసి శిక్షించకపోతే కుటుంబ సమే తంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి అండగా బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచులు, గ్రామ ప్రజలు నిలిచారు. గ్రామమంతా విషాద వాతావరణం నెలకొంది.

జూలై 24న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

- ఏఐవైఎఫ్

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నీట్ పేపర్ లీకేజీపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఎన్‌టిఏ రద్దు చేయాలని, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసు దాడిని ఖండిస్తూ జూలై 24న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి.బద్దం ఎల్లారెడ్డి భవన్లో జరిగిన సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కసిబోసుల సంతోష్ చారి అధ్యక్షతన ఏఐవైఎఫ్ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్, డివైఎఫ్ఐ కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు.విద్యా వ్యవస్థలో సంక్షోభాలను ప్రశ్నించే విద్యార్థుల శాంతియుత నిరసనను అణచివేయడం దుర్మార్గమని, మోదీ ప్రభుత్వం నియంతృత్వం కొనసాగిస్తే యువత తిరుగుబాటు తప్పదని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు పెనుమల్ల ఉదయభాస్కర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందస్తు జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు.టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిర ుమిల్ల రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రజాసేవా కార్యక్రమాలు, తెలంగాణ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడుతూ ఆయ నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవే కేటీఆర్‌కు నిజమైన జన్మదిన కానుక అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, తిప్పారపు దయాకర్, జూపల్లి సందీప్ రావు, సంపత్, మల్లికార్జున్, కూరపాటి రవిచందర్, చొప్పరి అరుణ్, రామకృష్ణ, కర్రె దేవేందర్ రెడ్డి, పడాల సతీష్ గౌడ్, బింగి రాజు, మేడుదుల రాజ్ కుమార్, ఉప్పు శివ కుమార్, బోయిని మనోజ్, ఇరుగురాల స్వామి దాస్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో
పాల్గొన్నారు.

స్వీయ సంరక్షణ దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు

రాజన్న సిరిసిల్ల, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): జూలై 24న జరగనున్న అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం సందర్భంగా 108 ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ స్వీయ సంరక్షణ ప్రాముఖ్యతపై నివేదిక విడుదల చేసింది. వైద్యులు, ఆసుపత్రులపై ఆధారపడకుండా వ్యక్తులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమని తెలంగాణ 108 అంబులెన్స్ సేవల కార్యనిర్వాహణ అధికారి బి. సుధాకర్ తెలిపారు. జనవరి--జూన్ 2026లో రాష్ట్రంలో 17,940 ఛాతీ నొప్పి కేసులు, 5025 స్ట్రోక్ కేసులు నమోదయ్యాయని నివేదికలో వెల్లడించారు. గుండె జబ్బులు, స్ట్రోక్‌లకు జీవనశైలి ప్రధాన కారణమని, సమతుల్య ఆహారం, వ్యాయామం, క్రమం తప్పని పరీక్షలు, మానసిక ప్రశాంతతతో స్వీయ సంరక్షణ పాటిస్తే అనేక వ్యాధులను నివారించవచ్చని సూచించారు. హెచ్ఈఏ ఆర్‌టి 5-దశల ప్రణాళికలో ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, పొగాకు--మద్యానికి దూరంగా ఉండడం, క్రమం తప్పని పరీక్షలు, ధ్యానం వంటి అం శాలను పాటించాలని ప్రజలకు సూచిం చారు. స్వీయ సంరక్షణ ఒత్తిడిని తగ్గించడమే కాకుండా శారీరక--మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, ఉత్పాదకత, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని నివేదికలో పేర్కొన్నారు. అత్యవసర పరిస్థి తుల్లో 108 సేవలను వినియోగించడం కూ డా స్వీయ సంరక్షణలో భాగమని అధికారులు తెలిపారు.

సమృద్ధిగా వర్షాలు కురవాలని మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు

హుస్నాబాద్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణంలోని పలు ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.రేణుకా ఎల్లమ్మ ఆలయంలో రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పూజలు చేసి, అయ్యప్ప ఆలయంలో నిర్వహించిన వారాహి మూల మంత్ర హోమ మహాయజ్ఞంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీకృష్ణ దేవాలయం, మరకత శివాలయంలో వరుణ యాగంలో పాల్గొని సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యమవుతున్నా అమ్మవారి అనుగ్రహంతో రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. "సర్వేజనా సుఖినో భవంతు" భావనతో సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

కేటీఆర్ ముందస్తు జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ముందస్తు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, సమాజ సేవే జన్మదిన వేడుకల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఢిల్లీలో నీట్ విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యను నిరసిస్తూ జూలై 24న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మొబిన్, మాజీ కౌన్సిలర్లు, ఉపసర్పంచులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద
సంఖ్యలో పాల్గొన్నారు.

ఫార్వర్డ్ బ్లాక్ టౌన్ కన్వీనర్‌గా శ్రావణ్ కుమార్ నియామకం

పెద్దపల్లి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పెద్దపల్లి పట్టణ కన్వీనర్‌గా కుక్క శ్రావణ్ కుమార్ నియమితులయ్యారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావాన్ని గుర్తించి జిల్లా కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది.నూతన కన్వీనర్‌గా శ్రావణ్ కుమార్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పట్టణంలోని అన్ని వార్డుల్లో పార్టీ కమిటీలను ఏర్పాటు చేసి యువతను కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేయాలని జిల్లా కమిటీ ఆదేశించింది.ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తనను నమ్మి అవకాశం ఇచ్చిన కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతూ, పెద్దపల్లిలో పార్టీ విస్తరణకు కృషి
చేస్తానని తెలిపారు.

విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకుల నిరసనలు

కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ పట్టణంలోని 35, 36, 55, 61, 27వ డివిజన్లలో కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.మారుతి నగర్ కాపువాడ చౌరస్తా, కాశ్మీర్ గడ్డ, అంబేద్కర్ నగర్ వద్ద జరిగిన ఈ నిరసనల్లో విద్యార్థులపై లాఠీచార్జ్, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే చూస్తూ ఊరుకోమని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ నాయకులు దొంతి గోపి, మాదాసు శ్రీనివాస్, ఇర్షాద్ అలీ, మహమ్మద్ ఖలీముద్దీన్, కిమ్ ఫహద్ తెలిపారు.జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ పాలనకు నిదర్శనంగా విద్యార్థులపై దమనకాండ కొనసాగిస్తోందని, ఇది ఆగకపోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడినందుకు రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యంపై దాడి అని పేర్కొ న్నారు. ఈ నిరసనల్లో సీనియర్ కాంగ్రెస్ నాయ కులు, న్యాయవాదులు, వైద్యులు, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.